జగనన్న కు చెపుదాంకు 201 వినతులు

- నిబంధనల మేరకు ఎన్నికల విధుల నుండి మినహాయింపులు -కలెక్టర్ నాగలక్ష్మి

విశాలాంధ్ర-విజయనగరం: జగనన్నకు చెబుదాంలో వివిధ సమస్యలపై ప్రభుత్వ శాఖలకు ప్రజల నుంచి అందిన వినతుల పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధ వహించి వాటిని సకాలంలో పరిష్కరించాలని కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి ఆదేశించారు. ఆయా ప్రభుత్వ శాఖలు తమకు సంబంధించి ఆన్‌లైన్‌లో పంపిన వినతులను పరిశీలించి వాటిపై స్పందించాలన్నారు. కలెక్టర్ కార్యాలయ ఆడిటోరియంలో నిర్వహించిన వినతుల స్వీకరణ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కె.కార్తీక్, డి.ఆర్.ఓ. ఎస్.డి.అనిత, ల కె.ఆర్.ఆర్.సి. డిప్యూటీ కలెక్టర్ సుమబాల , డి.ఆర్.డి.ఎ పి.డి కళ్యాణ చక్రవర్తి, మెప్మ పి.డి సుధాకర్ రావు తో కలసి జిల్లా కలెక్టర్ వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా వివిధ సమస్యలపై 201 వినతులు అందాయి. రెవిన్యూ శాఖ సమస్యలపై 144 , డి.ఆర్.డి.ఏ. కు సంబంధించి 06, గ్రామ వార్డు సచివాలయాల శాఖకు 11, , జిల్లా పంచాయతీ విభాగానికి 15, గృహనిర్మాణ శాఖకు 05, జిల్లా ఆసుపత్రులకు సంబంధించి 03, ఏ.పి.విద్యుత్ పంపిణీ సంస్థకు సంబంధించి 03 వినతులు, మున్సిపల్ శాఖకు 12 చొప్పున వినతులు అందాయి. ఎన్నికల విధులనుండి ఎవరిని మినహాయించాలో ఎన్నికల విభాగం వారు నిర్ణయిస్తారని, వాస్తవ పరిస్థితుల్ని మాత్రమే మినహాయింపులకు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. స్పందన అనంతరం అధికారులతో మాట్లాడుతూ చాలామంది అధికారులు ఎన్నికల విధుల నుండి మినహాయింపులు కోరడం జరిగిందని, అయితే రెగ్యులర్ గా విధులకు హాజరవుతున్న వారిని వారి వాస్తవ పరిస్థితి ఆధారంగా మినహాయించడం జరుగుతుందని తెలిపారు. బాలింతలను 3 నెలల వరకు , వికలాంగులకు 75 శాతం పైబడిన వారికీ మినహాయించడం జరుగుతుందని తెలిపారు. రిటైర్మెంట్ కు 3 నెలల తర్వాత వారికీ మినహాయింపు ఉండదని, జూన్ 30 లోపల రిటైర్ అయ్యే వారికే ఎన్నికల విధులనుండి మినహాయిస్తామని తెలిపారు. వికలాంగుల బ్యాక్ లాగ్ పోస్టులను నియామకం చేయుటకు మార్చ్ 31 లోపల నోటిఫికేషన్ జారీ చేయవలసి ఉందని, ఈ నెలాఖరు లోపల అన్ని శాఖల లో ఉన్న ఖాళీల వివరాలను తెలియజేయాలని అధికారులకు కలెక్టర్ ఆదేశించారు.

పప్పుల చీటిల బాధితుల ఆవేదన వినేదెవరు..!

దాదాపు రూ.25లక్షలకుపైగా టోకరా

కలెక్టర్ గ్రీవెన్స్‌కు బాధితుల ఫిర్యాదు

విశాలాంధ్ర-జామి: ఒకరు కాదు.. ఇద్దరు కాదు.. మొత్తం 513మంది బాధితులు.. వారంతా నెలనెలా కొంత నగదును దాచుకుంటూ సంక్రాంతి సమయంలో నిత్యవసర వస్తువులు తీసుకునేవారు. కానీ ఈఏడాది తమవద్ద తీసుకున్న నగదుతో సదరు వ్యాపారి పరారుకావడంతో వారంతా లబోదిబో మంటున్నారు.. చివరకు తమకు న్యాయం చేయాలని జిల్లకలెక్టర్ గ్రీవెన్స్‌కు వెళ్ళి సోమవారం ఫిర్యాదు చేసారు.. వివరాల్లోకి వెళితే మండల కేంద్రమైన జామిలోని బిసి కాలనీకి చెందిన ఓ మహిళ కొంతకాలంగా పప్పుల చీటిల పేరుతో వ్యాపారం చేస్తోంది. ప్రతీ మహిళ వద్ద నెలనెలా కొంత నగదును వసూలు చేస్తూ ఏడాది చివరలో జనవరినెలలో చీటిల లబ్ధిదారులకు వారి నగదుకు సరిపడా నిత్యవసర వస్తువులను అందజేసేవారు. ఇదంతా కొన్నేళ్ళగా సాగుతుండడంతో అనేకమంది నమ్మకంతో ఈచీటి విదానంలో భాగస్వాములయ్యారు. మొత్తం 513మంది జామికి సంభందించిన ఎస్సీకాలనీ, బిసి కాలనీలనుంచి నెలనెలా నగదును జమచేసారు. ఈఏడాది సంక్రాంతి ముందుగా నిత్యవసర వస్తువులు ఇవ్వక పోవడంతో లబ్ధిదారులు ఆందోళణ చెందారు. తీరా సదరు మహిళను నిలదీయగా తానుకూడా మోసపోయానని చెప్పడంతో ఈవివాదం కాస్తా పోలీసుల వద్దకు వెళ్ళింది. అయినా తమకు న్యాయం జరగలేదని వాపోతూ బాధితులంతా కలిసి సోమవారం కలెక్టర్ విన్నవించారు. తమకు న్యాయం చేయాలని కోరారు.

30వ డివిజన్లో టీడీపీ ఇంటింటి ప్రచారం

విశాలాంధ్ర -విజయనగరం అర్బన్ : బాబు ష్యూరిటీ-భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం లో భాగంగా సోమవారం విజయనగరం పట్టణం 30వ డివిజన్ ధర్మపురిలో నియోజకవర్గ ఇంచార్జ్ పూసపాటి అదితి గజపతి రాజు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నారా చంద్రబాబు నాయుడు ప్రకటించిన సూపర్ సిక్స్ హామీలను ప్రజలకు వివరించారు, రాష్ట్రాన్ని కాపాడాలంటే తెలుగుదేశం - జనసేన ప్రభుత్వం ఏర్పడాలని కోరారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ఇంచార్జ్ పూసపాటి అదితి గజపతి రాజు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా వ్యతిరేక పాలన కొనసాగుతుందని, పాదయాత్రలో హామీలు ఇచ్చి మడమ తిప్పిన జగన్ ,పెన్షన్లు పెంచుకుంటూ పోతామని చెప్పి లక్షలాది పెన్షన్లను తొలగించి వారికి అన్యాయం చేశారన్నారు, దీనికితోడు నిత్యావసర సరుకుల ధరలు, విద్యుత్ చార్జీలు, పెట్రోల్, గ్యాస్ చార్జీలు వంటివి విపరీతంగా పెంచడమే కాకుండా చివరకు చెత్తపై కూడా పన్ను వేసి పేదవారి నడ్డి విరిచిన ప్రభుత్వమని విమర్శించారు. అందుకే ఎల్లప్పుడూ బడుగు, బలహీన వర్గాలకు అండగా ఉండే టీడీపీని గెలిపించి నారా చంద్రబాబు నాయుడు ని ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మిమ్స్ యాజమాన్యం ఉద్యోగుల సంక్షేమానికి కృషి

యాజమాన్య ప్రతినిధులు

విశాలాంధ్ర-నెల్లిమర్ల: మిమ్స్ యాజమాన్యం ఉద్యోగుల సంక్షేమానికి అహర్నిశ ~లు కృషి చేస్తుందని యాజమాన్య ప్రతిని ధులు తెలిపారు. ఈ మేరకు సోమవారం మిమ్స్ యాజమాన్య ప్రతినిధులు ప్రకటన విడుదల చేసింది. సిఐటియు నాయకులు టివి రమణ స్వలాభం కోసం ఉద్యోగులను మోసపూరిత వాగ్దానాలతో తప్పుతోవ పట్టిస్తున్నారని చెప్పారు. ఆయన ఉచ్చులో పడి ఉద్యోగులు మోసపోవద్దని హితవు పలికారు. కరోనా సమయంలో కూడా జిల్లా కలెక్టర్ ఆదేశాలను ధిక్కరించి సమ్మె చేయించారని ఫలితంగా కొంతమంది ఉద్యోగాలు కోల్పోయారని చెప్పారు. ప్రస్తుతం అదే పంథాలో మిమ్స్ ఉద్యోగులను టివి రమణ తప్పుతోవ పట్టించి సమ్మెకి పురిగొల్పారని తెలిపారు. యాజమాన్యం 2020 నుంచి నేటి వరకూ కనీస వేతనాల చట్టం ప్రకారం డిఎలను చెల్లిస్తూ అన్ని సదుపాయాలను కల్పిస్తుందని చెప్పారు. మూడు సంవత్సరాలు తరువాత ఎటువంటి నోటీసు లేకుండా సమ్మెకు దిగడం దారుణమన్నారు. మిమ్స్ ఉద్యోగులు యాజమాన్యంతో 07.09.2021లో వేతన ఒప్పందం చేసుకోవడం నిజం కాదా అని ప్రశ్నించారు. ఒప్పందం ప్రకారమే యాజమాన్యం ఉద్యోగులకు డిఎలు చెల్లిస్తుందని చెప్పారు. టివి రమణ మిమ్స్ యాజమాన్యంపై తప్పుడు ఆరోపణలు చేయడం తగదని చెప్పారు. ఉద్యోగులతో బలవంతంగా సమ్మె చేసి అత్యవసర సేవలు, ఆరోగ్యశ్రీ సేవలకు ఆటంకం కలిగించడం తగదని చెప్పారు. టివి రమణ కబంధ హస్తాల నుంచి బయటపడి ఉద్యోగులు విధుల్లోకి చేరాలని కోరారు.

భూ కబ్జాదారుడ్ని తక్షణమే సస్పెండ్ చేయాలి

సిపిఐ జిల్లా కార్యదర్శి ఒమ్మి రమణ డిమాండ్

విశాలాంధ్ర-రామభద్రపురం : భూకబ్జాదారుడు సాలూరు గ్రామానికి చెందిన తొంపల నాగరాజు నైనా లేదా సిపిఐ నాయకులు నైనా పోలీసు వారు అరెస్టు చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఒమ్మి రమణ అన్నారు. సోమవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద 537లో ఉన్న భూ సమస్యపై జిల్లా సహాయ కార్యదర్శి ఆనందరావు ఆధ్వర్యంలో ముందుగా ఇచ్చిన సమాచారం ప్రకారం తాసిల్దార్ కార్యాలయం వద్ద ఉదయం 10 గంటలనుండి 12 గంటల వరకు దిగ్బంధం చేశారు. అధికారులు ఎవరిని లోనికి రాకుండా అడ్డుకున్నారు. 12 గంటల తర్వాత డిప్యూటీ తాసిల్దార్ సుబ్బారావుకు సమస్యపై వినతిపత్రం అందజేశారు. అనంతరం రమణ మాట్లాడుతూ 18 ఏళ్లుగా కాకర్లవలస భూ సమస్యపై పోరాటం చేస్తూనే ఉన్నామని రెవిన్యూ వారికి ఇంత నిర్లక్ష్యం పనికిరాదన్నారు. భూకబ్జాదారుడు ఇచ్చే కాసులకు కక్కుర్తి పడి రెవిన్యూ వారు భూ సమస్యను పరిష్కరించకుండా కాలయాపన చేయడం ఎంతవరకు సమంజసమని రెవెన్యూఅధికారులను ప్రశ్నించారు. 18 ఏళ్ల క్రితం అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం 65 మంది నిరుపేదలైన రైతులకు ఒక్కొక్కరికి ఎకరం భూమి చొప్పున పంపిణీ చేయడం జరిగింది. పట్టాలు రైతుల వద్ద ఉన్నాయే తప్ప, భూమి మాత్రం కబ్జాదారుడు నాగరాజు ఆక్రమించుకున్నాడని అన్నారు. నాగరాజుకు అక్కడ ఉన్న 18 జిరాయితీ భూమిని మొక్కజొన్న బుజ్జి కి అమ్మి వేయడం జరిగిందని అన్నారు. నాగరాజుకు అక్కడ సెంటు భూములు లేకపోయినా చుట్టుపక్క గ్రామాల లోఉన్న దళిత గిరిజనులను అడ్డంపెట్టుకొని మా రైతులు సాగుచేసుకుంటున్న భూములపైకి వచ్చి రైతులను వ్యవసాయం చేయకుండా అడ్డు తగులుతున్నాడని అన్నారు. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఆనందరావు మాట్లాడుతూ నాగరాజు పై ల్యాండ్ గ్రేబింగ్ చట్టం కింద చర్యలు తీసుకొని అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే నాగరాజు ప్రభుత్వ భూమి ఆక్రమిం చుకొని దర్జాగా బోర్లు వేసుకొని సాగు చేస్తున్నప్పటికీ రెవెన్యూ వారు, ఆయనపై ఎందుకు కపట ప్రేమ చూపిస్తున్నారని ఆరోపించారు. అక్కడ నాగరాజుకు సెంటు భూము లేకపోయినప్పటికీ నాగరాజు ఇచ్చే డబ్బులకు కక్కుర్తి పడి రెవిన్యూ వారు ఆయనకి కొమ్ము కాయడం చాలా దారుణమని మండిపడ్డారు. గత కొన్ని సంవత్సరాలుగా కాకర్ల వలస భూ సమస్యపై పోరాటాలు జరుపుతూనే ఉన్నామని అక్కడ ఉన్న విఆర్ఓ హరిబాబు నాగరాజు వద్ద నుండి ఎప్పటికప్పుడు మామూలు తీసుకొని ఆయనకు సహకరించడమే ఈ సమస్య కారణమని ఆనందరావు అన్నారు. పేదల భూ సమస్య పరిష్కరించకుండా కాలయాపన చేస్తున్న విఆర్వో హరిబాబును తక్షణమే విధుల నుండి తొలగిస్తే గాని పేదలకు న్యాయం జరగదని అన్నారు. పోలీసు వారు రెవెన్యూ వారు తక్షణమే ఈ భూ సమస్యపై కలుగజేసుకుని సమస్యను పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా వ్య.కా.స సంఘం అధ్యక్షులు కె భీముడు, ప్రధాన కార్యదర్శి పి అప్పారావు, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు బాయి రవణమ్మ,, స్థానిక నాయకులు అలమండ సోములు, శంకర్రావు, కృష్ణవేణి, చిన్నమ్మ, రైతులు పాల్గొన్నారు. డిప్యూటీ తాసిల్దార్ సుబ్బారావు వివరణ. తాసిల్దార్ వారు వారం రోజులు ట్రైనింగ్‌లో ఉన్నారని ఆమె వచ్చిన వెంట నే భూ సమస్యను పరిష్కారం చేయడానికి చర్యలు తీసుకుంటామని అన్నారు.

అలాగే నాగరాజుకు నోటీస్ చేశామని ఆయనకు ఆరోగ్యం బాగోలేదని తమకు కొంత సమయం కావాలని నాగరాజు అన్నాడని అన్నారు.

16న జరిగే దేశవ్యాప్త కార్మిక సమ్మెను విజయవంతం చేయండి

వామపక్ష నేతల పిలుపు

విశాలాంధ్ర విజయనగరం టౌన్ : ఈనెల 16న జరిగే దేశవ్యాప్త కార్మికుల సమ్మె గ్రామీణ బంద్ ర్యాలీలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బుగత అశోక్, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కాకి సురేష్, ఐ ఎన్ టి యు సి నాయకులు మొదిలి శ్రీనివాసరావు, ఏఐఎఫ్ టి యు నాయకులు బెహరా శంకరరావు కోరారు సోమవారం స్థానిక అమర్ భవన్ లో వీటికి సంబంధించిన గోడ పత్రికలను ఆవిష్కరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి కార్పొరేట్ మతతత్వ విధానాలను కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలపై ఈనెల 16న దేశవ్యాప్త కార్మికుల సమ్మె గ్రామీణ బంద్ నిర్వహించాలని జాయింట్ ఫ్లాట్ ఫారం ఆఫ్ క్రియేట్ యూనియన్స్ సంయుక్త కిషన్ మోర్చా అఖిల భారత స్థాయిలో నిర్ణయించడం జరిగిందని ఇందులో భాగంగా జిల్లాలో ఉన్న కార్మికులు సమ్మె గ్రామీణ గ్రామీణ బందులో ర్యాలీలను నిర్వహించి విజయవంతం చేయాలన్నారు భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వస్తే ప్రతి సంవత్సరం రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చి నేడు ఆ దిశగా ఎటువంటి చర్యలు చేపట్టలేదన్నారు దేశవ్యాప్తంగా నిరుద్యోగం పెరిగిందని,శ్రామికుల నిజవేతనాలు 20% తగ్గిపోయాయి అన్నారు. నరేంద్ర మోడీ విధానాల వల్ల కార్పొరేట్ సంస్థల లాభాలు పెరిగేయని 2023లో పాలకులు కార్పొరేట్లకు 2.14 లక్షల కోట్ల బ్యాంకు రుణాలను మాఫీ చేయడం అన్యాయం అన్నారు స్విస్ బ్యాంకు నుండి నల్లధనాన్ని వెనక్కి తెచ్చి పేదవారి బ్యాంకు ఖాతాల్లో 15 లక్షల రూపాయలు డిపాజిట్ చేస్తామన్న మాటను పూర్తిగా మర్చిపోయారు అన్నారు నరేంద్ర మోడీ విధానాల వల్ల మధ్యతరగతి ప్రజలు జీవితాలు పూర్తిగా నాశనం అయ్యాయి అన్నారు కార్మిక చట్టాలను రద్దు చేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్ లను తీసుకువచ్చి కనీస వేతనాలు నిర్ణయించే విధానానికి స్వస్తి పలికిందన్నారు పీఎఫ్ ఈఎస్ఐ వెల్ఫేర్ బోర్డులను పూర్తిగా నిర్వీర్యం చేశారన్నారు. కాంట్రాక్ట్ లేబర్ విధానం అన్ని రంగాల్లో మరింత పెంచి శ్రమ దోపిడీకి గురిచేసి కనీస వేతనం నెలకు 26 వేలు నిర్ణయించేందుకు బిజెపి ప్రభుత్వం అంగీకరించటం లేదన్నారు. ఈ పరిస్థితుల్లో కేంద్ర బిజెపి ప్రభుత్వ కార్మిక రైతాంగ ప్రజా వ్యతిరేక విధానాల మతతత్వ ధోరణులకు నిరసనగా ఈ నెల 16న జరిగే దేశవ్యాప్త కార్మిక సమ్మె గ్రామీణ భారత్ బంద్ ర్యాలీలో రైతులు వ్యవసాయ కార్మికులు కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు ఎస్ రంగరాజు, పొడుగు రామకృష్ణ, ఎన్ నాగభూషణం, బి రమణ ,ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

సర్వసభ్య సమావేశానికి అధికారులు డుమ్మా...

మహిళా సర్పంచ్‌లకు బదులు వారి భర్తలు హాజరు..

విశాలాంధ్ర-కురుపాం: మండలం సర్వసభ్య సమావేశానికి మండలంలోని వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు గైర్హాజరు కాగా మహిళా సర్పంచ్, ఎంపీటీసీల కు బదులుగా భర్తలు హాజరుకావడంతో సభ్యులు విస్తుపోయారు.సోమవారం ఎంపీడీవో వి అప్పారావు అధ్యక్షతన నిర్వహించిన మండలం సర్వసభ్య సమావేశం తూతూ మంత్రంగా ముగిసింది. మొండెం ఖల్ వైద్య అధికారిణి కి బదులుగా ఎంపీ హెచ్ ఈఓ హాజరు కావడం తో ఆగ్రహం వ్యక్తం చేసిన ఎంపీపీ శెట్టి పద్మావతి ఆయనను తిరస్కరించి పంపారు.కురుపాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో నాడు నేడు పేజ్ 2లో నిర్మాణం పూర్తి చేసిన అదనపు తరగతి గదులు కు నిధులు విడుదల చేయాలని ఎంపీటీసీ బంగారు నాయుడు ఎంఇఓ ను కోరారు. ఉదయ పురం, పెదగొత్తిలి నాడు నేడు పనులు సకాలంలో పూర్తి చేయాలని సర్పంచ్ లు కోరారు. మండలం లోని గుజ్జు వాయి సర్పంచ్ హిమరిక.నాగేశ్వరరావు మాట్లాడుతూ మండలం వ్యవసాయ శాఖ సూచనలు మేరకు వైఎస్సార్ యాంత్రికీకరణ పథకం కింద నలబై శాతం సబ్సిడీ పై ఆధునిక వ్యవసాయ పరికరాలు వస్తాయని గత ఏడాది డబ్బులు చెల్లించామని ఇప్పటి వరకు పరికరాలు రాలేదని తక్షణమే డబ్బులు తిరిగి ఇప్పించాలని మండలం వ్యవసాయ అధికారి నాగేశ్వరరావు ని నిలదీశారు. అలాగే ఎంపీపీ, సభ్యులు కు వ్యవసాయ శాఖ సమాచారం అందటంలేదని అన్నారు. కురుపాం మండలం లోని మినీ అంగన్వాడీ కేంద్రాలు ను త్వరలో మెయిన్ అంగన్వాడీ కేంద్రాలు గా అప్గ్రేడ్ చేసేందుకు చర్యలు ప్రారంభించారని సిడిపిఓ విజయగౌరీ తెలిపారు. మండల సర్వ సభ్య సమావేశానికి ఆర్టీసీ,జిసిసి, అటవీ శాఖ, ఇరిగేషన్, ఆర్ అండ్ బి, ఎక్సైజ్ అధికారులు గిరిజన ఇంజినరింగ్ శాఖ గైర్హాజరు అయ్యారు.జడ్పీటిసి జి సుజాత , వైస్ ఎంపీపీ లు అప్పాజీ రావు , రంగారావు , కురుపాం సర్పంచ్ సుజాత, ఎంపీటీసీ సభ్యులు స్వామి , సంతోషి ,విద్యారాణి తదితరులు పాల్గొన్నారు.

14న పార్వతీపురంలో జాబ్ మేళా

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: పార్వతీపురంలో ఫిబ్రవరి 14న జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి ఆర్ వహీదా తెలిపారు. నిరుద్యోగ యువకులకు ఉపాధి కల్పించుటకు హైదరాబాద్ కు చెందిన శ్రీ కృష్ణా పార్మసీ ముందుకు వచ్చిందన్నారు. తమ సంస్థలో వంద ట్రైనీ ఖాళీలను భర్తీకి చర్యలు చేపట్టిందని ఆమె వివరించారు. ఫిబ్రవరి 14 ఉదయం 10 గంటల నుంచి లకు జాబ్ మేళా నిర్వహిస్తున్నామని, ఆసక్తి కలిగిన అభ్యర్థులు www.ncs.gov.in వెబ్ సైట్ లో జాబ్ సీకర్ లాగ్ ఇన్ లో పేర్లు నమోదు చేసుకోవాలని చెప్పారు. వేతనం రూ.15 వేలు చెల్లిస్తారని, 2019 నుండి 2023 మధ్య బిఎస్సీ కెమిస్ట్రీ ఉత్తీర్ణులైన పురుష అభ్యర్థులు అర్హులని ఆమె చెప్పారు. హైదరాబాదులో పనిచేయాల్సి ఉంటుందని ఆమె అన్నారు. ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు తమ 10వ తరగతి నుండి డిగ్రీ వరకు గల ఒరిజినల్స్, జెరాక్స్ కాపీ, ఫొటో లతో పార్వతీపురం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో హాజరు కావాలని ఆమె కోరారు.

సాలూరు సబ్ జైలును పున: ప్రారంభ ఆలోచనలు

విశాలాంధ్ర-సాలూరు టౌన్: సబ్ జైల్ పునః ప్రారంభ దిశగా జైలు శాఖ అధికారులు ఆలోచన చేస్తున్నట్టుగా భోగట్టా. వివరాల్లోకి వెళ్తే పార్వతీ పురం మన్యం జిల్లా సాలూరు పట్టణంలో ఎమ్మార్వో కార్యాలయం వద్ద ఉన్న సబ్ జైలు కొన్ని సంవత్సరాల క్రితం మూతపడింది. ఖైదీలు ఎక్కువ సంఖ్యలో లేనందున బొబ్బిలి సబ్ జైలుకు చుట్టుపక్కల ఉన్న ఖైదీలను తరలించేవారు. అయితే బొబ్బిలి సబ్ జైల్లో ఖైదీలు అత్యంత సంఖ్యలో పెరగడం వలన సరిపోవకపోడంతో మరలా తిరిగి సాలూరు సబ్ జైలును పున: ప్రారంభ దిశగా ఐజి,డిఐజి, డిఎస్పి, రెండు రోజుల్లో జైలును పరిశీలించడానికి వస్తున్నట్టుగా జైలు శాఖ అధికారులు తెలియజేశారు.

డిఐజీ ను కలిసిన ఎస్పీ

విశాలాంధ్ర -పార్వతీపురం: విశాఖపట్నం రేంజ్ డిఐజిగా కొత్తగా చేరిన విశాలగున్ని పార్వతీపురం మన్యం ఎస్పీ విక్రాంత్ పాటిల్ సోమవారం మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా ఆయనకు బొకేను అందజేసారు. రానున్న సార్వత్రిక ఎన్నికలకు దృష్ట్యా మన్యం జిల్లాలో తీసుకోవాల్సిన చర్యలపై వారిద్దరూ కొద్దిసేపు చర్చించారు. డిఐజికు మన్యం జిల్లాపై పూర్తి అవగాహన ఉన్నందున మన్యం జిల్లాలో శాంతియుతంగా ఎన్నికలు జరిగేలా అప్రమత్తంగా ఉండి తగు చర్యలు తీసుకోవాలని కోరారు.

రహదారి భద్రతపై అవగాహన

విశాలాంధ్ర -సీతానగరం: రహదారి భద్రతా నియమాలని పాటించి ప్రమాదాలకు గురికా కుండా ఉండాలని ఎంవిఐ ఎం. శశికుమార్, ఎఎంవిఐలు జి.సత్యనారాయణ, ఎస్.రమేష్ కుమార్లు కోరారు. సోమవారం సాయంత్రం స్తానిక హనుమాన్ కూడలి ఎదుట ఆటో డ్రైవర్లు, ద్విచక్ర వాహన యజమానులు, ప్రజలతో రోడ్డు భద్రత నియమాలు గూర్చి అవగాహణ కల్పించారు. రాష్ట్ర రవాణా శాఖ కమీషనరుఆదేశాలతో పాటు జిల్లా కలెక్టర్ నిషాంత్ కుమార్, జిల్లా రవాణాశాఖాధికారి సి.మల్లిఖార్జునరెడ్డి తఆదేశాలు మేరకు భద్రతా మాసోత్సవా లను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వాహనాలు నడిపేవారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని,మొబైల్ ఫోన్ మాట్లాడుతూ వాహనం నడపడం వలన కలిగే ప్రమాదాల గూర్చి వివరించారు. హెల్మెట్ ధరించిన ద్విచక్ర వాహన దారులకు మరియు సీట్ బెల్ట్ ధరించిన వాహనాలను నడిపిన ఫోర్ వీలర్ వెహికల్ యజమానులను అభినందించారు. హెల్మెట్ & సీట్ బెల్ట్ ధరించని మరియు ఓవర్ లోడ్ పాసెంజర్స్ తో ప్రయాణించిన ఆటో డ్రైవర్స్, ప్రయాణికులకు వాటివలన కలిగే రోడ్ ప్రమాదాలపై అవగాహన కల్పించారు. పాదచారులు కూడా రోడ్డు దాటేటప్పుడు తీసుకొనవలసిన జాగ్రత్తలను వివరించారు. వాహనాలు నడిపే వారు కుటుంబాన్ని దృష్టిలో పెట్టుకొని, రోడ్డు భద్రత నియమాలు పాటించడం వలన ప్రమాదాలు నివారణకు అవకాశముంటుందని తెలిపారు.సురక్షిత ప్రయాణం గూర్చి, తక్కువ స్పీడ్ తో వెళ్లేలా వాహన యజమానులు ఆలోచన చేయాలనీ విజ్ఞప్తి చేశారు. రోడ్డు భద్రత నియమాలు పాటిస్తామని వారందరి చేత ప్రమాణం చేయించారు. ఈకార్యక్రమంలో పార్వతీపురం రవాణా శాఖ కానిస్టేబుల్ వి. శ్రీనివాసరావు, రవాణాశాఖ సిబ్బంది, ఆటో డ్రైవర్లు, ద్విచక్ర వాహన యజమానులు, స్థానికులు,తదితరులు పాల్గొన్నారు.

బల్లకృష్ణరాయపురంలో కాలువలలో పూడిక తీత

విశాలాంధ్ర-సీతానగరం: మండలం లోని బల్లకృష్ణరాయపురం గ్రామ పంచా యితీలో కాలువలో పేరుకుపోయిన పూడికలు, చెత్తా చెదారాన్ని తొలగించే కార్యక్ర మాన్ని సోమవారంచేపట్టారు. సర్పంచ్ నడిమింటి సుజాత రామకృష్ణ, ఉప సర్పంచ్, సెక్రటరీ సౌజన్య, డిడిఓ శ్రీనివాసరావులు తదితరులు దగ్గరుండి పర్యవేక్షణ చేశారు. ఈఓపిఆర్డీ కుమార్ వర్మ కూడా పర్యవేక్షణ చేసినట్లు తెలిపారు.

లోకేష్ శంఖారావం సభను విజయవంతం చేయాలి

విజయ్‌చంద్ర, జగదీష్, చిరంజీవులు

విశాలాంధ్ర -పార్వతీపురం/పార్వతీపురం: జిల్లా కేంద్రంలో పార్వతీపురం నియోజక వర్గ పరిదిలోని బుదవారం టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఆద్వర్యంలో జరుగనున్న శంఖారావం సభను విజయవంతం చేయాలని టీడీపీ నియోజక వర్గ ఇంచార్జి బోనెల విజయ్ చంద్ర, మాజీ ఎమ్మెల్సీ జగదీష్, మాజీ ఎమ్మెల్యే చిరంజీవులు పిలుపునిచ్చారు. సోమవారం వారు పార్వతీపురం టీడీపీ పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు.మంగళ వారం రాత్రికి లోకేష్ పార్వతీపురం చేరుకొని, ఇక్కడే బస చేస్తారని తెలిపారు.బుదవారం ఉదయం 10.00 గంటలకుమండలంలోని చినబొండపల్లి- వెంకమ్మపేట మధ్యలో జరిగే సమావేశాన్ని విజయవంతం చేసేందుకు పెద్దఎత్తున టీడీపీ, జనసేన శ్రేణులు తరలిరావాలని కోరారు. టీడీపి శ్రేణులు,మహిళలు,కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున తరలి వస్తే వారికి దిశ, దశను లోకేష్ నిర్దేశిస్తారని తెలిపారు.అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు టీడీపీలోనే జరిగినట్లు వివరించారు. టీడీపి జాతీయ కార్యదర్శి నారా లోకేష్ ఆద్వర్యంలో జరుగనున్న శంఖారావం కోసం అంతా ఎదురు చూస్తున్నారన్నారు. ఆయన గతంలో నిర్వహించిన యువగళం, నవశఖం తదితర కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయన్నారు.ఈకార్యక్రమంలో టీడీపీ నాయకులు వెంకటనాయుడు, మజ్జి వెంకటేష్, జనసేనకు చెందిన పాటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

స్పందన ఫిర్యాదులు త్వరితగతిన పరిష్కారం చేయాలి : కలెక్టర్ నిశాంత్‌కుమార్

విశాలాంధ్ర -పార్వతీపురం: స్పందనలో ప్రజలు పెట్టుకునే అర్జీలను అర్జీదారులతో మాట్లాడి వారికి సరైన పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టరు నిశాంత్ కుమార్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరు కార్యాలయ సమావేశమందిరంలో జాయింట్ కలెక్టర్ ఆర్. గోవిందరావు, ఇంచార్జి జిల్లా రెవిన్యూ అధికారి జి.కేశవనాయుడులతో కలసి స్పందన కార్యక్రమంలోప్రజలనుండి అర్జీలు 167అర్జీలను వ్యక్తిగత, సామాజిక అంశాలపై స్వీకరించారు. ఈసమావేశంలో జిల్లా వైద్యఆరోగ్య అధికారి బి. జగన్నాథం, జిల్లా ఆర్.డబ్ల్యు.ఎస్ ఇంజినీరింగ్ అధికారి ఓ. ప్రభాకర రావు, జిల్లా వ్యవసాయ అధికారి రాబర్ట్ పాల్, బి. సి వెల్ఫేర్ అధికారి ఎస్. కృష్ణ, జిల్లా నీటి యాజమాన్య సంస్థ పిడి రామచంద్ర రావు , జిల్లాపంచాయతీ అధికారి బి. సత్యనారాయణ, జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ మూర్తి, జిల్లా ప్రజా రవాణా అధికారి టి. వి.సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

జీడి కనీస మద్దతు ధర కేజీ రూ.200లకు పెంచాలి

గిరిజనుల నుంచి జిసిసి నేరుగా కొనుగోలు చేయాలి

సాదరణ సర్వసభ సమావేశంలో అధికారులను కోరిన ఎంపీటీసీ రమణ



విశాలాంధ్ర-గుమ్మలక్ష్మీపురం : జీడి కనీస మద్దతు ధర కేజీ రూ.200లకు పెంచి గిరిజనుల నుంచి జిసిసి నేరుగా కొనుగోలు చేయాలని చెముడు గూడ ఎంపిటిసి మండంగి రమణ అధికారులను కోరారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఏడాది గిరిజనుల ప్రధాన జీవనా ధారమైన జీడి పంటను పండిస్తున్న కనీస మద్దతు ధర లేక తీవ్రంగా నష్ట పోతున్నారని సభ దృష్టికి తీసుకువచ్చారు. గత నాలుగేళ్లుగా కారు మబ్బులు కాయడంతో పంట దిగుబడి పూర్తిగా తగ్గుతూ వస్తుంది అన్నారు. చేతికి వచ్చిన కొద్ది పంట నైనా ప్రభుత్వం కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే ఈ ఏడాది చింతపండు కేజీ రూ.60, పసుపు కేజీ రూ.150, కొండ చిపుర్లు రూ.120 లకు కొనుగోలు చేయాలని కోరారు. గుమ్మలక్ష్మీపురం మండల కేంద్రంలో రక్త నిధి కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని రమణ డిమాండ్ చేశారు. ఈ ప్రాంతంలో గిరిజనులకు అనారోగ్యం వాటిలితే అత్యవసర సమయంలో రక్తం కోసం 70 కిలోమీటర్ల దూరంలో ఉన్న పార్వతీ పురం వెళ్ళవలసి వస్తోందని తెలిపారు. సమయానికి రక్తం అందక ఎంతో మంది ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.స్పందించిన వైద్యులు ఉన్నత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి బ్లడ్‌బ్యాంక్ ఏర్పాటుకు చర్యలు తీసు కుంటామని తెలిపారు. ఆర్ అండ్ బి, విద్య, వైద్య, గృహ నిర్మాణం, ఐసిడిఎస్ తదితర శాఖలపై చర్చ జరిగింది. ఈ కార్యక్రమానికి ఎంపిపి కె. దీనమయ్య అధ్యక్షత వహించారు. జడ్పిటిసి రాధిక, వైస్ ఎంపిపి లు నిమ్మక శేఖర్, ఎం లక్ష్మణరావు, బిసి రజక కార్పొరేషన్ డైరెక్టర్ గిరిబాబు,ఎంపిడిఒ జగదీష్ కుమార్, డిప్యూటీ తాసిల్దార్ రాజేంద్ర, సర్పంచులు, ఎంపిటిసిలు, అధికారులు పాల్గొన్నారు.

డోకులగుడా రహదారి పనులు సకాలంలో పూర్తి చేయాలి

సిపిఐ జిల్లా కార్యదర్శి కూరంగి మన్మధరావు



విశాలాంధ్ర-సీతంపేట/భామిని: డోకులగుడా రహదారి పనులు సకాలంలో చేపట్టాలని పార్వతీపురం మన్యం జిల్లా కార్యదర్శి కూరంగి మన్మధరావు డిమాండ్ చేశారు. మండలంలో ఏబి రోడ్డు నుండి డోకులగుడ గిరిజన గ్రామానికి ఐటీడీఏ ఆధ్వర్యంలో గిరిజన సంక్షేమ శాఖ ఇంజనీరింగ్ అధికారులు మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా రూ.2 కోట్లతో రహదారి పనులు మంజూరు కాగా అభివృద్ధి పనులు పూర్తిస్థాయిలో చేపట్టకుండా కొండమీద రహదారికి రాళ్ల బ్లాస్టింగ్ చేపట్టారని, గిరిజన సంక్షేమ శాఖ ఇంజనీరింగ్ అధికారులు 31.50 లక్షల నిధులు అక్రమంగా బిల్లులు చేసి అప్లోడ్ చేసే నేపథ్యంలో బాధిత డోకులు గుడా గిరిజనులు కొంతమంది గిరిజన యువత గత సోమవారం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కల్పనాకుమారికి తమ గ్రామానికి పూర్తిస్థాయిలో రహదారి నిర్మించాలని వినతి పత్రం అందిం చారు. పిఓకి వినతి అందించడంతో అక్రమాలు బయటపడ్డాయని ఇంజనీరింగ్ అధికారులు బిల్లులను నిలుపుదల చేసి చేతులు దులుపుకున్న నేపథ్యంలో తమ రహదారి ఆగిపోయిందని బాధతో సంబంధిత గ్రామాలకు చెందిన గిరిజనులు ఆవేదన వ్యక్తంచేసిన నేపథ్యంలో కూరంగి మన్మధరావు, ఏఐవైఎఫ్ జిల్లా అధ్య క్షుడు కూరంగి గోపినాయుడు మం డల అధ్యక్షుడు జనార్దన రావు సోమవారం డోకు లగూడ గ్రామాన్ని సందర్శించి గిరిజనులకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్ అధికారులు పనులు తక్షణమే ప్రారంభించాలని లేని నేపథ్యంలో సీపీఐ ఆధ్వర్యంలో ఉద్యమాలు చేపడతామని తెలిపారు. అక్రమాలకు పాల్పడిన సంబంధిత ఇంజనీరింగ్ అధికారులపై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని గిరిజన సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీకాంతిలాల్ దండేకు ఫిర్యాదు చేయడం జరిగిందని సిపిఐ నాయకులు తెలిపారు అదేవిధంగా ఇంజనీరింగ్ అధికారులు పత్రికల్లోలో వస్తున్న కథనాలు తప్పుడు వార్తలని గ్రామస్తులంతా ఇంజనీరింగ్ అధికారులు తీసుకువచ్చిన లెటర్ పై సంతకాలు చేయాలని డిమాండ్ చేశారని తెలిపారు. కార్యక్రమంలో గుజ్జ జనార్దనరావు, సిపిఐ భామిని మండల అధ్యక్షుడు, కొండగోర్రీ, సుబ్బారావు,మిన్నరావు,ఇండియా తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పథకాన్ని వినియోగించుకోవాలి

విశాలాంధ్ర-చీపురుపల్లి: చీపురుపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో సోమవారం మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణాభివృద్ధి ఉపాధి హామీ పథకం (ఎంఎన్ఆర్ఈజీఎస్) పనులను ప్రారంభించిన జడ్పీటీసీ ప్రతినిధి, చీపురుపల్లి నియోజకవర్గం వైసీపీ సచివాలయం కన్వీనర్స్ కో- ఆర్డినేటర్ వలిరెడ్డి శ్రీనివాసనాయుడు, వైస్ ఎంపీపీ ప్రతినిధి పతివాడ రాజారావు, విజయనగరం జిల్లా వైస్సార్సీపీ యువత ఉపాధ్యక్షులు బెల్లాన వంశీకృష్ణ, స్థానిక మేజర్ పంచాయతీ సర్పంచ్ ప్రతినిధి మంగళగిరి శ్రీనివాసరావు. ఈ సందర్భంగా ఉపాధి హామీ పథకాన్ని అందరూ ఉపయోగించుకోవాలని పనులు లేక వలసబాట పడుతున్న వారి కోసం ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేసింది అని తెలిపారు. కార్యక్ర మంలో పాల్గొన్న ఎంపీటీసీ సభ్యులు గెరిడి రామదాసు, ముళ్ళు పైడ్రాజు, వార్డు మెంబెర్స్ రౌతు పైడి రాజు, కర్ణపు ఆదినారాయణ, మీసాల సీతారాం, ప్రభాత్ కుమార్, దబ్బాడ జగదీష్, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

విచ్చలవిడిగా మట్టి తవ్వకాలు

చోద్యం చూస్తున్న రెవెన్యూ అధికారులు -ప్రభుత్వ ఆదాయానికి గండి

మట్టి తవ్వకాలతో చెరువులను మింగేస్తున్న ప్రైవేట్ వ్యక్తులు

చెరువుకింద భూములు ఉన్న రైతుల ఆవేదన

విశాలాంధ్ర-రాజాం: చెరువు ఏదైనా మట్టితవ్వుకోవడం మా స్వాంతం... నీరు లేకుండా చెరువు కనిపిస్తే చాలు మట్టి తవ్వుకోవడం తవ్విన మట్టిని అమ్ముకోవడం సొమ్ము చేసు కోవడం మా స్వంతం. రాజాం మండలం పరిధిలోని వస్త్రాపురి కాలనీ, కంచరాం, ఇల్లం నాయుడువలస ,గోపాలపురం, ప్రాంతం లో ఉన్న చెరువులలో ప్రైవేటు వ్యక్తులు జె సి బి లను పెట్టి ఇష్టనుసారంగా మట్టి తవ్వకాలు చేస్తున్నారు. ప్రతి చెరువులో సుమారుగా 5 నుంచి 7 అడుగులు లోతు వరకు మట్టిని తవ్వుతున్నారు. చెరువు గట్టులు కూడా వదలకుండా తవ్వేస్తున్నారు. ఈ చెరువుల నుంచి తవ్విన మట్టిని ట్రాక్టర్లూ ద్వారా రాజాం పట్టణం పరిసర ప్రాంతాలలో ప్రైవేటు వ్యక్తులకు అమ్ము కోని సొమ్ము చేసుకుంటున్నారు. ఒక ట్రాక్టర్ మట్టి లోడు వెయ్యి నుంచి పదిహేను వంద రూపాయలకు అమ్ముతున్నారు. చెరువులో మట్టితవ్వాలంటే తప్పనిసరిగా రెవిన్యూ అధికారులు అనుమతి తీసుకోని చెరువులో మట్టిని తవ్వాలి. ఎటువంటి అనుమతిలు తీసుకోకుండా చెరువులు తవ్వేస్తున్నారు.

నగరం ప్రధాన రహదారి గుండామట్టితో ట్రాక్టర్లు వెళుతున్న ఏ అధికారి కూడా పట్టించుకు పోవడంతో ఇష్టం వచ్చినట్లు మట్టి ట్రాక్టర్లు తిరుగుతున్నాయని పలువురు గుసగుసలు లాడుతున్నారు. ఏలాంటి అనుమతులు లేకుండా చెరువులోని మట్టిని తరలిస్తున్న వారిపై రెవిన్యూ అధికారులు చర్యలు తీసుకోకుండా చోద్యంచూస్తున్నారని రైతులు విమర్శిస్తున్నారు. ప్రభుత్వం సంపదని ప్రైవేట్ వ్యక్తులు దోచుకొని అనుభవిస్తున్నారని ప్రజలు విమర్శిస్తున్నారు. చెరువులో పెద్దపెద్ద గుంతలు లోతుగా తవ్వడంవల్ల పొలం పనులు ముగించుకొని సమయంలో రైతులు, రైతు కూలీలు చెరువులో స్నానం, కాళ్ళు చేతులు శుభ్రం చేసుకోడానికి చెరువు నీరుని వాడుకుంటారు. ఇలాంటి సమయంలో మహిళలలు, ఈత రానివారు, చిన్నపిల్లలు ప్రమాదవశాత్తు కాలుజారీ చెరువులో పడితే ప్రాణాలు పోవడమే తప్ప బ్రతికే

అవకాశం ఉండదని రైతులు వాపోతున్నారు. చెరువులలోని మట్టిని తవ్వకుండాచర్యలు తీసుకోవాలని చెరువుకింద భూములు కలిగిన రైతులు కోరుతున్నారు.

తెలగ సంక్షేమ సంఘం ఉత్తరాంధ్ర పాదయాత్ర ను విజయవంతం చేయాలి

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: తెలగ సంక్షేమ సంఘం ఉత్తరాంధ్ర పాదయాత్ర ను విజయవంతం చేయాలని సంఘం జిల్లా నాయకుడు ముంగం శ్రీనివాసరావు విజ్ఞప్తి చేశారు. సోమవారం ఇక్కడి రింగ్‌రోడ్ లోని తెలగ సంక్షేమ సంఘం కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలగా కులస్తులను బీసీ జాబితాలో చేర్చాలనే డిమాండ్‌తో సంఘం జిల్లా పూర్వ అధ్యక్షులు పల్లంట్ల వెంకట రామారావు(పి.వి.ఆర్.) సాగిస్తున్న పాదయాత్ర శ్రీకాకుళం జిల్లా పూర్తిచేసి మంగళవారం విజయనగరం పట్టణంలోని దాసన్నపేటలో ప్రవేశిస్తుందని తెలిపారు. మంగళవారం విజయనగరం పట్టణంలోని కోట జంక్షన్, మూడోలాంతర్లు, గంటస్తంభం, కన్యకా పరమేశ్వరి పరమేశ్వరి కోవెల, వెంకటలక్ష్మి థియేటర్, రైల్వేస్టేషన్ మీదుగా వీటి అగ్రహారం వై జంక్షన్ కు చేరుకొని అక్కడనుండి చిన్నాపురం చేరుకుం టుందన్నారు. తెలగా కులస్తులంతా ఈ పాదయాత్రకు భారీసంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ విలేకరుల సమావేశంలో డాక్టర్ ఆర్.అప్పారావు, పెద్ది లక్ష్మీనారాయణ, కోలా నారాయణ అప్పారావు, పుప్పాల అప్పలరాజు, మాత గాయత్రి, అంటి ఆకుల శంకర్రావు, చిక్కాల శశిభూషణరావు, సుంకర సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు..

నిరుపేదలను నిరాశ్రయులను చేసిన వైసీపీ

టిడిపి 40వ డివిజన్ మాజీ కౌన్సిలర్ చంద్రశేఖర్

విశాలాంధ్ర-విజయనగరం అర్బన్: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నిరుపేద కుటుంబాలను నిరాశ్రయులుగా చేశారని 40 డివిజన్ మాజీ కౌన్సిలర్ ముద్దాడ చంద్రశేఖర్ అన్నారు. సోమవారం కలెక్టర్ ఆడిటోరియం ముందు విలేకరులతో మాట్లాడుతూ 40 డివిజన్లో గత 50ఏళ్లుగా నివాసముంటున్న 120 కుటుంబాల ఇల్లును ఆక్రమణ పేరుతో తొలగించి వారిని నిరాశ్రయులుగా చేశారని తెలిపారు. వాహనదారులకు ఇబ్బందికరంగా ఉందని ఆక్రమణ ఇళ్లను తొలగించడం సరైంది కాదన్నారు. పేదల ఇల్లు ఆక్రమణల పేరుతో తొలగించిన విధంగా కార్పొరేటర్ బోనెల ధనలక్ష్మి గారి ఇల్లు ఆక్రమణంలోనే నిర్మించినప్పటికీ ఆమె ఇల్లును తొలగించకపోవడం దారుణం అన్నారు. పేదల ఇల్లు తొలగించినట్లే ధనలక్ష్మి ఇల్లును తొలగించాలని డిమాండ్ చేశారు. అనంతరం కలెక్టర్ కి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఐవిపి రాజు, పట్టణ అధ్యక్షులు ప్రసాదుల లక్ష్మీ వరప్రసాద్, మండల పార్టీ అధ్యక్షులు బొద్దల నరసింహారావు, బాధిత కుటుంబాల ప్రజలు పాల్గొన్నారు.

పల్లెకి పోదాం కార్యక్రమానికి ప్రజాదరణ

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: పల్లెకి పోదాం కార్యక్రమానికి ప్రజల్లో ప్రజాదరణ విరివిగా లభిస్తుందని పార్వతిపురం నియోజకవర్గ బిజెపి కన్వీనర్ సొంది సంజీవి అన్నారు. జమదాల గ్రామంలో గడప గడప కు వెళ్లి క్యాలెండర్లు, కరపత్రములు, పుస్తకాలు పంచిపెట్టారు.పలు గృహాలను సందర్శించి నరేంద్ర మోడీ తొమ్మిది సంవత్సరాల లో చేసిన అనేక సంక్షేమ పథకాలను, కరోనా సమయంలో ఉచిత కరోనా వ్యాక్సిన్, ఆయుష్మాన్ భారత్, పీఎం ఆవాస్ యోజన (గృహ నిర్మాణాలు), మాతృ వందన మొదలగు పథకాలను వివరించారు. జరిగిన పల్లెకు పోదాం జమదాల ప్రోగ్రాం లో మండల అధ్యక్షులు మువ్వల శంకర్రావు, జిల్లా ఓబీసీ మైనార్చ్ అధ్యక్షులు సిహెచ్ కృష్ణమూర్తి, మర్రాపు విజయ్, ఆ గ్రామ అమరావతి తిరుపతిరావు, పాలినాయుడు బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం రిటైర్డ్ ఉద్యోగస్తుల సంఘ నాయకులు ఆహ్వానం మేరకు పాల్గొని క్యాలండర్ ను ఆవిష్కరించారు. రాష్ట్ర బిజెపి అధ్యక్షులు దగ్గుబాటి పురందేశ్వరి నాయకత్వంలో ఏపీ రాష్ట్రంలో పెరుగుతున్న బిజెపి ఆదరణ, విశ్వాసము గూర్చి తెలియచేశారు.ఈ సందర్భముగా ప్రధాని నరేంద్ర మోడీ నిలువెత్తు చిత్రపట క్యాలెండర్ ను విశ్రాంత ఉద్యోగ, ఉపాధ్యాయులకు బహూకరించారు.

నియామక పత్రాలు అందజేసిన ఎమ్మెల్సీ విక్రాంత్

విశాలాంధ్ర-రాజాం: రాజాం నగర పంచాయతీ కార్యాలయంలో ఏడుగురు వాలంటీర్లకు నియామక పత్రాలను అందజేసిన ఆంధ్రప్రదేశ్ శాసన మండలి ప్రభుత్వ విప్ పాలవలస విక్రాంత్ బాబు వీరితో పాటు ఈ కార్యక్రమంలో రాజాం మున్సిపల్ కమిషనర్ జె .రామప్పలనాయుడు, మున్సిపల్ మేనేజర్ నాగరాజు, ఏఈ. వెంకటరమణ,వైఎస్ఆర్సిపి పట్టణ అధ్యక్షులు పాలవలస శ్రీనివాసరావు, పొట్నూరు లక్ష్మణరావు, ఎంపీపీ ప్రతినిధి లావేటి రాజగోపాల్ నాయుడు, జెడ్పిటిసి బండి నరసింహులు, వైస్ ఎంపీపీ ప్రతినిధి యాలాల వెంకటేష్, వాకముళ్ల చిన్నారావు, కొనారి అప్పారావు,వంజరాపు విజయకుమార్, కెల్ల. సతీష్, యండవ చిన్నబాబు తదితరులు పాల్గొన్నారు.

ముందస్తుగా బైండోవర్ కేసులు నమోదు

రూరల్ సీఐ తిరుమలరావు

విశాలాంధ్ర-రామభద్రపురం : రానున్న సార్వత్రిక ఎన్నికల సందర్భంగా గ్రామాలలో ముందస్తుగా ఇరువర్గాలపై బైండోవర్ కేసులు నమోదు చేస్తున్నామని బొబ్బిలి రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ తిరుమలరావు అన్నారు. సోమవారము మండల పరిధిలోని కోటసిర్లం, కొండ కెంగువ , గ్రామాలలో పోలింగ్ కేంద్రాలను ఆయన పరిశీలించారు. అనంతరం గ్రామ పెద్దలతో మాట్లాడారు. గ్రామాలలో ఎన్నికల సమయాలలో ఇరు వర్గాలవారు ఘర్షణలు దిగ కుండ ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరుపుకోవాలని సూచించారు . ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని సిఐ గ్రామ పెద్దలను కోరారు. అలాగే నాటు సారాయి, గొలుసు దుకాణా లు గ్రామంలో లేకుండా చూడాలని అన్నారు. నిబంధనలు ఎవరైనా అతిక్రమిస్తే ఎంతటి వారికైనా చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై జ్ఞాన ప్రసాద్ గ్రామ పెద్దలు స్థానికులు పాల్గొన్నారు.

విద్యార్థులు స్టార్ అప్ ల ఏర్పాటుకు ముందుకు రావాలి

విశాలాంధ్ర-నెల్లిమర్ల: విద్యార్థులు స్టార్ట్ అప్ ల ఏర్పాటు చేయడానికి ముందుకు వస్తే వారికి సెంచూరియన్ విశ్వ విద్యాలయం పూర్తి సహకారం అందిస్తుందని వైస్ ప్రెసిడెంట్ ప్రొఫెసర్ డి.ఎన్. రావు స్పష్టం చేశారు. సోమవారం సాయంత్రం ఇక్కడ 'సెంచూరియన్ కోడింగ్ క్లబ్ ' ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఉద్యోగం సంపాదించడం గొప్ప కాదని, ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి వారు ఎదగాలని కోరారు. కోడింగ్ నేర్చుకున్న వారికి ప్రపంచ వ్యాప్తంగా వివిధ రంగాల్లో అవకాశాలు ఉన్నాయన్నారు. ఛాన్సెలర్ ప్రొఫెసర్ జి.ఎస్.ఎన్. రాజు మాట్లాడుతూ కోడింగ్ క్లబ్ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. విద్యార్థులు దీనిని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ్ తరంగ్ ఎంప్లాయబిలిటీ ట్రైనింగ్ సెంటర్ సి.ఇ.ఒ బాబు శంకర్, వైస్ ఛాన్సెలర్ ప్రొఫెసర్ పి.కె. మహంతి తదితరులు ప్రసంగించారు. దీనికి ముందర కుట్టు యంత్రాల రెండో యూనిట్ ను వైస్ ప్రెసిడెంట్ ప్రొఫెసర్ డి.ఎన్. రావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఐక్యూఏసి డీన్ ప్రొఫెసర్ పి.ఎస్.వి. రమణారావు, డీన్ ప్రొఫెసర్ ఎం. ఎల్.ఎన్. ఆచార్యులు, డీన్ డాక్టర్ సన్నీ డియోల్, డిప్యూటీ రిజిస్ట్రార్ డాక్టర్ ఆర్. ఎస్. వర్మ, డాక్టర్ పుష్పలత, డాక్టర్ మురళి, డాక్టర్ జి. అరుణ్ మనోహర్, సుమన్ కుమార్, పలువురు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

చంద్రబాబు సారధ్యంలోనే ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధి

టీడీపీ నియోజకవర్గ ఇంచార్జ్ కోళ్ల లలితకుమారి

విశాలాంధ్ర-శృంగవరపుకోట: అనుభవజ్ఞులైన చంద్రబాబునాయుడు సారధ్యంలోనే ఆంధ్ర రాష్ట్రం అభివృద్ధి సాధిస్తుందని టీడీపీ నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి అన్నారు. ఎస్.కోట మండలం తలారి గ్రామంలో ఆదివారం రాత్రి నిర్వహించిన బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం ఇంటింటికి వెళ్లి రిజిస్ట్రేషన్ చేస్తూ, కరపత్రాల పంపిణీ చేపట్టారు. ప్రజలకు బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ మినీ మేనిఫెస్టో పథకాల గురించి మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ టీడీపీ అధికారంలోకి వస్తే ఆడబిడ్డ నిధి కింద 18 సంవత్సరాలు దాటిన ప్రతి మహిళకు నెలకు 1500 రూపాయలు, తల్లికి వందనం పథకం క్రింద ప్రతి ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుతుంటే అంతమందికి ఏడాదికి 15,000 రూపాయలను ఖాతాల్లో జమ చేస్తారన్నారు. దీపం పథకం కింద ప్రతి కుటుంబానికి ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు ఉచితం, ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని, ప్రతి ఇంటికి కుళాయి ద్వారా సురక్షిత మంచినీటిలి సరఫరా చేపడతామని, అన్నదాత పథకం ద్వారా ప్రతి రైతుకు ఏడాదికి 20 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేస్తామని స్పష్టం చేశారు. ఇక యువగళం నిధి కింద ప్రతి నిరుద్యోగికి నెలకు 3000 రూపాయలు, బీసీలకు రక్షణ చట్టం తెచ్చి అన్ని విధాల వారికి అండగా నిలుస్తామని, పూర్ టు రిచ్ పథకం ద్వారా పేదలను సంపన్నులుగా మార్చే కార్యక్రమం నిర్వహించనున్నట్టు వెల్లడించారు. కార్యక్రమంలో శృంగవరపుకోట మండల పార్టీ అధ్యక్షులు జి.ఎస్.నాయుడు, మాజీ ఎంపీపీ రెడ్డి వెంకన్న, టీఎన్ఎస్ఎఫ్ ఉపాధ్యక్షులు గొర్రిపోటు రోహిణి కుమార్, ప్రధాన కార్యదర్శి భూమిరెడ్డి మోహన్ రాజ్, ఎల్. కోట మండల టీఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు కొండలరావు పాల్గొన్నారు.

17న లోకేష్ శంఖారావం సభకు తరలిరండి

సమావేశంలో మాజీ ఎమ్మెల్యే కోళ్ళ

విశాలాంధ్ర-జామి: ఈనెల 17న ఎస్‌కోట నియోజకవర్గంలోని లక్కవరపు కోటకు తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వస్తున్నారని, ఉదయం సోంపురం జంక్షన్‌లో నిర్వహించే సభకు టీడీపీ ముఖ్యనేతలు, కార్యకర్తలు,అభిమానులు, జనసేనపార్టీనేతలు కార్యకర్తలు అధికసంఖ్యలో తరలి రావాలని నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే కోళ్ళ లలితకుమారి పిలుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రమైన జామిలో టీడీపీ ముఖ్యనేతలతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె నేతలతో సమావేశానికి ఏవిదంగా నేతలు, కార్యకర్తలు వస్తారో తెలుసుకున్నారు. అలాగే లోకేష్ సమావేశం ఉదయం 9గంటలకే ప్రారంభమవుతుందని, ప్రతీ ఒక్కరు తమ గ్రామాలనుంచి 8గంటలకే బయలుదేరాలని సూచించారు. కార్యకర్తల తరలింపుపై నేతలు ప్రణాళిక తయారు చేసుకోవాలని సూచించారు. మొదటిసారిగా ఎన్నికల నేపథ్యంలో జరుగుతున్న లోకేష్ సభను పూర్తి స్థాయిలో విజయవంతం చేయాల్సిన బాధ్యకత మనందరిపైనా ఉందన్నారు. ఈసమావేశంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శిలు వర్రిరమణ, దనియాల పైడిరాజు, పార్లమెంటరీ పార్టీ మహిళా కార్యదర్శి మాకిరెడ్డి శ్రీలక్ష్మి, మాజీ జెడ్‌పిటిసి బండారుపెదబాబు,వెలమకార్పోరేషన్ డైరక్టర్ కె. విజయ్‌కుమార్, పలువురు ముఖ్యనేతలు పాల్గొన్నారు.

డ్రైవర్ల సంక్షేమానికి తమ వంతు కృషి

సామాజిక భవనం ప్రారంభోత్సవంలో డిప్యూటీ స్పీకర్ కోలగట్ల

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: ప్రభుత్వ డ్రైవర్ల అసోసియేషన్ భవనంలో సమావేశ మందిరాన్ని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి సోమవారం ప్రారంభించారు. స్థానిక ఎత్తు బ్రిడ్జి సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన సామాజిక భవనాన్ని ప్రారంభించి డ్రైవర్ల సంక్షేమానికి తమ వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామికి ప్రభుత్వ డ్రైవర్స్ అసోసియేషన్ ప్రతినిధులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం సమావేశ భవనాన్ని ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రైవర్ల అసోసియేషన్ సభ్యులు సమావేశాలు, సమాలోచనలు జరుపుకునేందుకు వీలుగా సామాజిక భవనాన్ని ఏర్పాటు చేసుకోవడం ఆనందంగా ఉందన్నారు. సామాజిక భవనానికి అవసరమైన బోరును నగరపాలక సంస్థ ద్వారా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అసోసియేషన్ బలోపేతానికి సామాజిక సేవా కార్యక్రమాల నిర్వహణకు సమావేశ మందిరం ఉపయుక్తంగా ఉండగలదని అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. సమావేశాల నిర్వహణకు వేదికగా నిలవనున్నదని అన్నారు. ఏ మంచి పని తలపెట్టినా అందుకు తగ్గ సహాయ సహకారాలు తాము అందిస్తున్నామని తెలిపారు. జిల్లా అభివృద్ధి కోసం మంత్రి బొత్స సత్యనారాయణ, జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, తాము ఎంతగానో కృషి చేస్తున్న విషయాన్ని అందరూ గ్రహించాలన్నారు. స్థానిక శాసనసభ్యునిగా ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ నియోజకవర్గ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తున్నానన్నారు. పదవీ విరమణ పొందిన ప్రభుత్వ డ్రైవర్లకు ఎటువంటి సహాయ సహకారాలు అవసరం ఉన్న తోడ్పాటు అందించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేయర్ విజయలక్ష్మి, జిల్లా పరిషత్ సీఈవో రాజకుమార్, ప్రభుత్వ డ్రైవర్ల అసోసియేషన్ ప్రతినిధులు అప్పలనాయుడు, మధుసూదన రావు, ఎస్ రాజేశ్వరరావు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పి.వి.ఆర్ పాదయాత్రకు ఘన స్వాగతం

విశాలాంధ్ర-భోగాపురం : ఉత్తరాంధ్ర తెలగ కులస్తులను బి సి లో చేర్చాలని పల్లంట్ల వెంకట రామారావు (పి.వి.ఆర్) ఇచ్చాపురం నుంచి ప్రారంబించిన పాద యాత్ర సోమవారం భోగాపురం చేరుకుంది. భోగాపురం,ముంజేరు గ్రామాల తెలగ కులస్తులు ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా భోగాపురం హనుమాన్ జంక్షన్ వద్ద అయన మాట్లాడుతూ ఉత్తరాంధ్ర లో ఉన్న తెలగ కులస్తులందరము ఒక త్రాటి పైకి వచ్చామని తెలిపారు. విద్య,ఉద్యోగ, ఉపాధిలలో ప్రతిభకు తగ్గ ఫలితం రావకపోవడం వలన యువత ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆవేదన చెందారు. అన్ని రాజకీయ పార్టీలు రాబోయే ఎన్నికలలో తెలగాలకు బి.సి రిజర్వేషన్ను తమ మేనిపెస్టోలో చేర్చాలని డిమాండ్ చేసారు. రిజర్వేషన్ దక్కించుకునేందుకు సమయం ఆసన్నమైందని, ఈసారి గురిచూసి కొట్టాలని ఇదే ఆఖరి అవకాశమని అన్నారు. తెలుగు రాష్ట్రాలలో ఉన్న చాలామంది ఫోన్ చేసి తమ మద్దత్తు తెలిపారని అన్నారు. అలాగే అన్ని రాజకీయ పార్టీలు నాయకులు మద్దత్తు తెలిపారన్నారు. ఫిబ్రవరి 25 ఆదివారం విజయనగరంలో పాదయాత్ర విజయోత్సవ సభ నిర్వహిస్తున్నామని తెలుపుతూ ఈ భారీ బహిరంగ సభకు అశేషంగా ఉత్తరాంధ్ర లో ఉన్న తెలగ కులస్తులు అందరు తరలిరావాలని కోరారు. తెలగ కులస్తులను బి.సి జాబితాలో చేర్చేందుకు చేపడుతున్న ఈ పాదయాత్రకు వైసిపి కేంద్ర సి ఇ సి సభ్యులు కాకర్లపూడి శ్రీనివాసరాజు, మిరకిల్ సంస్థల అధినేత, జనసేన నాయకుడు లోకం ప్రసాద్, టిడిపి మండల అధ్యక్షుడు కర్రోతు సత్యనారాయణ సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో భోగాపురం గ్రామ పెద్దలు, భోగాపురం, ముంజేరు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా కంటి శస్త్ర చికిత్సలు

నేత్ర వైద్య అధికారి జి.నగేష్ రెడ్డి

విశాలాంధ్ర -కురుపాం: జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా కంటి శస్త్రచికిత్సలు కు తరలిస్తున్నామని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి.జగన్నాధరావు తెలిపారు . సోమవారం ఆయన మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష కంటి వెలుగు కార్య క్రమం లో బాగంగా మండల పరిధిలో సచివాలయంలలో వున్న గ్రామాలలో నిర్వహించిన కంటి వెలుగు వైద్య శిభిరం లలో నేత్ర పరీక్షలులలో కేటరాక్ట్(అంతర కుసుమం) టేరిజియం(కొయ్యకండ) వున్న వారిని గుర్తించి ఉచితంగా శస్త్ర చికిత్సలు కోసం కురుపాం సామాజిక ఆరోగ్య కేంద్రం నుండి యన్. ఆర్. ఐ కంటి ఆసుపత్రి తగరపువలస ఈరోజు తరలించి రేపు శస్త్ర చికిత్సలు నిర్వహిస్తా మని మన్యం జిల్లా కంటి వెలుగు సెల్ నేత్ర వైద్య అధికారి జీరు నగేష్ రెడ్డి తెలిపారు.వీరందరికీ ఉచిత రవాణా,వసతి, భోజనం, కళ్ళ జొళ్లు,మందులు సౌకర్యాలు కల్పిస్తామని చెప్పారు. శస్త్ర చికిత్సలు కు వెళుతున్న రోగులకు పలు సూచనలు,జాగ్రతలు వివరించారు. ఈ కార్యక్రమం ద్వారా మా లాంటి పేదలకు కంటి చూపును తెప్పించే బాధ్యత గా తీసుకొని మాకు దగ్గర వుండి అన్ని సదుపాయాలు కల్పిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్య క్రమం లో కంటి వైద్య సహాయకులు మాలిక,రోజా,ఆశా కార్య కర్తలు పాల్గొన్నారు.

వీలుపర్తి ఉప సర్పంచ్ ఉదారత

పారిశుధ్య కార్మికులకు, ఆంజనేయ భక్తులకు వస్త్ర వితరణ

హర్షం వ్యక్తంచేస్తున్న గ్రామస్తులు

విశాలాంధ్ర-వేపాడ: మండలంలోని వీలుపర్తి గ్రామ ఉపసర్పంచ్ గోకేడ అచ్చంనాయుడు (మద్దాలునాయుడు) ప్రతి ఏడాది మాదిరిగా ఈ ఏడాది కూడా తన ఉదారతను చాటుకున్నారు. గ్రామ ఉపసర్పంచ్ గా ఎన్నికైన నాటి నుండి పంచాయతీలో పారిశుధ్య కార్మికులుగా పనిచేస్తున్న ఐదుగురు వ్యక్తులతో పాటు గ్రామంలోని శ్రీ ఆంజనేయస్వామి వారి ఆలయానికి నిరంతర సేవలందిస్తున్న దంపతులకు కూడా ప్రతి ఏడాది మాదిరిగా పంచెలు లాల్చీలు, తువ్వాళ్లు, చీర జాకెట్లు వారికి సోమవారం పంపిణీ చేశారు. ఉప సర్పంచ్ అచ్చంనాయుడు ఉదారత పట్ల లబ్దిదారులతో పాటు గ్రామస్తులు కూడా హర్షం వ్యక్తం చేస్తున్నారు.

వైకాపా లో చేరిన జమదాల టీడీపి కార్యకర్తలు

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో అమలవుతున్న సంక్షేమ అభివృద్ధి పథకాలకు ఆకర్షితులై స్థానిక ఎమ్మెల్యే అలజంగి జోగారావు సారధ్యంలో నియోజకవర్గంలో విస్తృతంగా జరుగుతున్న అభివృద్ధికి మెచ్చి పార్వతీపురం మండలం జమదాల గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్త 3వ వార్డు మెంబర్ జాగాన పారి నాయుడు, మాచెర్ల కుమారస్వామి, మరిపి అప్పలనాయుడు, బొంగు నరహరి, కార్యకర్తలు గ్రామ యువత పెద్దఎత్తున ఎమ్మెల్యే చేతుల మీదుగా పార్టీ కండువా వేసుకొని వైసీపీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారందరికీ సాధరస్వాగతం పలికారు. ఈ ప్రజా సంక్షేమ పాలన కొనసాగాలంటే మళ్ళీ 2024 సాధారణ ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వం వచ్చితీరాలని అందుకు మనమంతా కలిసి పనిచేయాలని, మళ్లీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డిని గెలిపించుకుందామని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బొమ్మి రమేష్, జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు భీమవరపు కృష్ణమూర్తి, జిల్లా పార్టీ జనరల్ సెక్రెటరీ వి.గురురాజు, సీనియర్ నాయకులు సర్పంచ్ యాళ్ళ ఈశ్వర ప్రతాప్, జేసీఎస్ కన్వీనర్ బంకపల్లి వాసుదేవరావు, వైసీపీ నాయకులు భూపతి శేఖర్, యాళ్ళ శ్రీను, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

'నా భూమి-నా హక్కు-నా ఇష్టం' బుక్లెట్లు విడుదల..

విశాలాంధ్ర-శృంగవరపుకోట: విశాఖపట్నం బార్ అసోసియేషన్ స్టీరింగ్ కమిటీ సభ్యుడు, న్యాయవాది పతివాడ వెంకట గిరిధర్ రచించిన "నా భూమి-నా హక్కు-నా ఇష్టం" బుక్లెట్స్ ను శృంగవరపుకోట బార్ అసోసియేషన్ కార్యాలయంలో అధ్యక్షులు అల్లు సత్యాజీ, సీనియర్ న్యాయవాదులు సోమవారం విడుదల చేశారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ కార్యదర్శి డబ్ల్యు.ఎస్.శర్మ, సీనియర్ న్యాయవాదులు మందా కామేశ్వరరావు, వారాధి ఈశ్వర రావు, బోని శేఖర్ బాబు, బొబ్బిలి రామకృష్ణ, యస్.రామకృష్ణ, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ కృష్ణమూర్తి సేవలు అమోఘం

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: పోలీస్ కృష్ణమూర్తి చేస్తున్న సమాజసేవలు అమోఘమని స్థానిక శాంతినికేతన్ పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ పళ్లెం రవికుమార్ కొనియాడారు.పాఠశాల 9వ అన్యువల్ డే సెలబ్రేషన్ సందర్భంగా పార్వతీపురం టౌన్ పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న కోమిరి కృష్ణమూర్తి హెడ్ కానిస్టేబుల్ చేసిన సేవలను గుర్తించి పళ్లెం రవికుమార్, ఉషారాణి దంపతులు సన్మానం చేశారు. అనంతరం కృష్ణమూర్తి చేస్తున్న సేవలను గౌరవించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ లెక్చరర్ పక్కి మధుసూదన్ రావు టీచర్లు పాల్గొన్నారు.

స్టడీ మెటీరియల్ పంపిణీ

విశాలాంధ్ర-గరివిడి: జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల కాపుశంభంలో 10వ తరగతి చదువు తున్న విద్యార్థిని, విద్యార్థులందరికీ యుటిఎఫ్ సంస్థ వారు తయారు చేసిన స్టడీ మెటీరియల్ ను కాపుశంభం గ్రామపెద్దలు పిన్నింటి శ్రీనివాసరావు పద్మ దంపతులు ఇవ్వడం జరిగింది. విద్యార్థులంతా ఈ స్టడీ మెటీరియల్ ని కూడా ఉపయోగించుకొని మంచి మార్కులతో ఉత్తీర్ణులు కావాలని వారు విద్యార్థులను కోరారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి రాము గారు, ఉపాధ్యాయులు చల్ల సింహాచలం ,పదవ తరగతి క్లాస్ టీచర్ పీ ప్రకాష్ రావు, బి అనంతరావు, కే గోపాల్ కృష్ణ స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్ కే మోహన్ కృష్ణ, ఫిజికల్ డైరెక్టర్ ఉదయ్‌కుమార్ , యోగా టీచర్ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలపై కళా జాత

విశాలాంధ్ర-గరివిడి : బాల్య వివాహాలు జరిపితే జరిగే అనర్థాలను, కేసులపై గరివిడి పట్టణ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పట్టణంలో సోమవారం ఉదయం గరివిడి గేటు వద్ద బాల్య వివాహం మీద పట్టణ వాసులకు బుర్రకథ కళాజాత గా ఏర్పాటు చేశారు. గరివిడి సర్పంచి ప్రమీల కుమార్ ఐసిడియస్ సిడిపివో ఆరుద్ర, అంగన్‌వాడి సిబ్బంది, గ్రామస్తులు హాజంయ్యారు.

లక్ష కు పైగా పశువులకు చికిత్స చేసిన ఎస్ఎంఎఫ్ జి ఇండియా క్రెడిట్

విశాలాంధ్ర-విజయనగరం: భారతదేశంలోని ప్రముఖ ఎన్‌బీఎఫ్‌సీ లలో ఒకటైన ఎస్ఎంఎఫ్ జి ఇండియా క్రెడిట్ కో. లిమిటెడ్ (గతంలో ఫుల్లర్టన్ ఇండియా క్రెడిట్ కో. లిమిటెడ్), తమ 6వ పశు వికాస్ డే (పివిడి)ని నిర్వహించింది. దేశంలో ఒకే రోజు నిర్వహించిన అతి పెద్ద పశు సంరక్షణ శిబిరమిది. ఈ శిబిరాలను 14 రాష్ట్రాల్లోని 460 కి పైగా ప్రదేశాలలో ఏకకాలంలో నిర్వహించారు 1 లక్షకు పైగా పశువులకు అవసరమైన ఆరోగ్య సంరక్షణ సేవలను అందించారు. భారతదేశంలో, 8 కోట్ల కంటే ఎక్కువ కుటుంబాలు నేరుగా పాడి పరిశ్రమతో సంబంధం కలిగి ఉన్నాయి మరియు శ్రామిక శక్తిలో 70 శాతం కు మహిళలు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఈ మహిళల కృషిని స్మరించుకునేందుకు, 6వ పశు వికాస్ దినోత్సవాన్ని 'పాడిపరిశ్రమలో మహిళలు' నేపథ్యం తో వేడుక చేసుకున్నారు. ఈ కార్యక్రమం ఈ ఎస్ జీ ఫ్రేమ్‌వర్క్‌లోని 'సామాజిక' కోణాన్ని ప్రతిబింబిస్తుంది,

జగన్నాధవలసలో తాగునీటి పనులకు సన్నద్ధం



విశాలాంధ్ర-తెర్లాం: మండలం గోపాలవలస గ్రామపంచాయతీ జగన్నాధవలసకు జలజీవన్ మిషన్ ద్వారా ఇంటింటికి తాగునీరు పథకానికి స్థానిక ఎమ్మెల్యే కృషితో 67 లక్షల రూపాయలు మంజూరైన సందర్భంగా గ్రామంలో జలసంఘం ఏర్పాటు చేసి పనులను గూర్చి సభ్యులకు వివరించి. పైపులైను వేయుటకు గ్రామంలో ఉన్న వీధులన్నీ పర్యవేక్షణ చేయడమైంది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ప్రతినిధి జి వెంకట్రావు, ఆర్డబ్ల్యూఎస్ జేఈ శ్రీనివాస్ఇంజనీర్ అసిస్టెంట్ వెంకటేష్ పంచాయతీ కార్యదర్శి మోహన్ గ్రామ పెద్దలు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పది విద్యార్థులు శతశాతం ఫలితాలు సాధించాలి

పార్వతీపురం ఎంఈఓ-1 సామల సింహాచలం

విశాలాంధ్ర-పార్వతీపురం: పదో తరగతి విద్యార్థులు రానున్న పబ్లిక్ పరీక్ష ల్లో శత శాతం ఫలితాలు సాధించాలని పార్వతీపురం మండల విద్యాశాఖ అధికారి-1 సామల సింహాచలం అన్నారు. సోమవారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలనుసందర్శించారు. ముందుగా ఎన్నికలకు సంబంధించిన పోలింగ్ గదులను, వాటి సౌకర్యాలను పరిశీలించారు. అనంతరం పదో తరగతి విద్యార్థుల నుద్దేశించి ప్రత్యేకంగా మాట్లాడుతూ, పదో తరగతి పరీక్షలకు చాలా తక్కువ సమయం ఉందని, ఇంటి దగ్గర కూడా సమయం వృధా చెయ్యకుండా పరీక్షల కోసం చదవాలని ఉద్బోధించారు. ఇంకా

ఏమైనా పాఠ్యాంశాల్లో సందేహాలు ఉంటే తమ సబ్జెక్టు ఉపాధ్యాయులను అడిగి నివృత్తి చేసుకోవాలని సూచించారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించి, పదోతరగతిఫలితాల్లో మన్యం జిల్లాను ప్రథమ స్థానంలో నిలిపేందుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం వరప్రసాద్, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

గొలుసు దొంగకు ఆరు మాసాలు జైలు, రూ. 5 వేలు జరిమానా

విశాలాంధ్ర-జామి: మండలంలోని లోట్లపల్లిలో హెడ్ మాస్టారుగా పని చేస్తున్న పోల అరుణ కుమారి గత ఏడాది నవంబర్ నెలలో 3వ తేదీన తన మోటారు సైకిలుపై వెళ్తూ అలమండ రైల్వే స్టేషను రోడ్డు సమీపంలో చేరేసరికి ఆమె వెనుకగా బైకుపై వచ్చిన గుర్తు తెలియని వ్యక్తి, మెడలో బంగారు చైను త్రెంపుకొని పారిపోయినట్లు జామి పోలీసు స్టేషనులో ఫిర్యాదు చేయగా జామి ఎస్ఐ వీరబాబు కేసు నమోదు చేశారు.జిల్లా ఎస్పీ ఎం.దీపిక ఆదేశాలతో ఈ కేసును ప్రతిష్టాత్మకంగా భావించి, దర్యాప్తు చేపట్టి, నేరంకు పాల్పడిన గుర్తు తెలియని వ్యక్తిని విశాఖపట్నం సిటీ కంచరపాలెంకు చెందిన భీమరసెట్టి కమలనాథ్ (37) అనే వ్యక్తిని అరెస్టు చేసి, దొంగిలించిన బంగారు చైను రికవరీ చేసి, కోర్టులో అభియోగం పత్రం దాఖలు చేశారు. ఈ కేసులో నిందితుడు తన నేరాన్ని అంగీకరించడంతో జే.ఎఫ్.సి.ఎం. కోర్టు, ఎస్.కోట వారు నిందితుడు ఆరు మాసాలు సాధారణ జైలుశిక్ష, రూ.5 వేలు జరిమానా విధించారు. జరిమాన చెల్లించక పోయినట్లయితే మరో నెల రోజులు జైలుశిక్ష అనుభవించాలని తీర్పు వెల్లడించారని జామి ఎస్ఐ వీరబాబు తెలిపారు. ఈ కేసులో పోలీసు వారి తరుపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ కేశవరావు వాదనలు వినిపించారు.

బీజెపి విధానాలకు మద్దతు ఇస్తున్న వైసీపీ, టీడీపీ, జనసేన లను ఓడించండి : సీపీఎం

విశాలాంధ్ర-బొబ్బిలి : బిజెపి విధానాలకు మద్దతు ఇస్తున్న వైసీపీ, టీడీపీ, జనసేన ఓడించాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వై. వెంకటేశ్వరరావు ప్రజలకు పిలుపునిచ్చారు. విజయనగరం జిల్లా బొబ్బిలిలోని స్థానిక సీపీఎం కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో బిజెపికు ప్రాతినిధ్యం లేనప్పటికీ అధికార వైసీపీ, ప్రతిపక్ష టీడీపీ, జనసేనలు బిజెపి విధానాలను సమర్థిస్తున్నాయని విమర్శించారు. బిజెపి మతోన్మాద విధానాలను అమలు చేసి కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా చట్టాలను చేస్తున్నారన్నారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా, ప్రత్యేక ప్యాకేజీ, రైల్వే జోన్ ఇవ్వకపోయినా వైసీపీ,టీడీపీ,జనసేన నోరు మెదపడం లేదన్నారు. రాష్ట్రంలో ఒకరిపై ఒకరు దుర్భాశలాడుకుంటున్న వైసీపీ,టీడీపీలు ఢిల్లీలో బిజెపితో చెలిమి చేసి ప్రజల ప్రయోజనాలకు నష్టం చేస్తున్నాయని విమర్శించారు. విశాఖ స్టీల్ పరిశ్రమను అమ్మేస్తున్న ప్రశ్నించడం లేదన్నారు. రానున్న ఎన్నికల్లో బిజెపిను, బిజెపికు మద్దతు ఇస్తున్న వైసీపీ,టీడీపీ,జనసేనను ఓడించాలని కోరుతూ ఈనెల 20న విజయవాడలో జరగనున్న బిజెపి వ్యతిరేక, లౌకిక పార్టీలు రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని కోరారు. ఆయనతో సిపిఎం జిల్లా నాయకులు పి.శంకరరావు, ఎస్.గోపాలం ఉన్నారు.

సభాస్థలం పరిశీలించిన : మాజీ మంత్రి కోండ్రు

విశాలాంధ్ర-రాజాం : తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్ పూరించిన "శంఖారావం" కార్యక్రమం ఈ నెల 15 న రాజాంలో గల పాలకొండ రోడ్డులో సీతారామ థియేటర్ పక్కన ఉన్న స్థలంలో బహిరంగ సభ నిర్వహించనున్నామని మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ రాజాం నియోజకవర్గం ఇన్చార్జి కోండ్రు మురళీమోహన్ తెలిపారు.సభాస్థలి ఏర్పాట్లను సోమవారం నాయకులతో కలిసి పరిశీలించారు.అనంతరం కోండ్రు మాట్లాడుతూ లోకేష్ పూరించిన శంఖారావం కార్యక్రమం జయప్రదం చేయాలని నాయకులకు కార్యకర్తలకు అభిమానులకు పిలుపునిచ్చారు.వైసీపీ నేతలు కమీషన్ల కోసం అవినీతి సంపాదన కోసం ప్రభుత్వం వ్యవహరించిన తీరుతో రాష్ట్రానికి కొత్తగా పరిశ్రమలు రాకపోగా, ఉన్నది కూడా ఇతర రాష్ట్రాలకు కదలిపోయాయి. వేలకోట్ల పెట్టబడు పెట్టి పారిశ్రామిక వేత్తలు పొరపాటున కూడా ఏపీ వైపు కన్నెత్తి చూడలేని పరిస్థితి రాష్ట్రంలో ఏర్పడిందన్నారు.తెదేపా హయాంలో జరిగిన అభివృద్ధి తప్ప, వైసీపీ పాలనలో జరిగిన అభివృద్ధి ఎదని కోండ్రు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు,రాబోయే రోజుల్లో తెలుగుదేశం పార్టీ అధికారం లోకి వచ్చి మళ్లీ రాష్ట్రానికి స్వర్ణయుగం వస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో కిమిడి అశోక్ కుమార్,గురవాన నారాయణరావు, దుప్పల పూడి శ్రీను,పాలూరి రామినాయుడు, దూబ ధర్మారావు,ముగడ శ్రీను వాసరావు,గున్న రమేష్,పిల్లా సత్యం నాయుడు,నాగల్ల ప్రసాద్, మంగం రమేష్,యాగాటి భాను, వెంకటరమణ,సూరిబాబు,ఎ శ్రీను,పండు, ఎద్దు మురళీ,కొంపల్లి రవీంద్ర తదితర నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

సభాస్థలి ఏర్పాట్లు పరిశీలించిన విజయ్ చంద్ర, జగదీష్, చిరంజీవులు

విశాలాంధ్ర-పార్వతీపురం: పార్వతీపురం జిల్లాలోని పార్వతీపురం నియోజక వర్గ పరిదిలో బుదవారం టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ శంఖా రావం కార్యక్రమం నిమిత్తం వస్తూ టీడీపీ శ్రేణులతో, అభిమానులతో సమావేశం నిర్వహించనున్న దృష్ట్యా సభాస్థలిని సోమవారంనాడు టీడీపీ నియోజక వర్గ ఇంచార్జి బోనెల విజయ్ చంద్ర, మాజీ ఎమ్మెల్సీ జగదీష్, మాజీ ఎమ్మెల్యే చిరంజీవులు టీడీపీ నాయకులు కలిసి పరిశీలించారు.బుదవారం ఉదయం 10.30 గంటలకు చినబొండపల్లి- వెంకమ్మ పేట మధ్యలో జరిగే సమావేశాన్ని విజయవంతం చేసేందుకు వారు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే నియోజక వర్గంలోని అన్ని ప్రధాన కూడల్లలో పెద్ద ఎత్తున కటౌట్లు ఏర్పాటు చేసినట్లు ఇంచార్జి విజయ్ చంద్ర తెలిపారు.

జిల్లా పోలీస్ కార్యాలయంలో స్పందన

విశాలాంధ్ర-పార్వతీపురం: మన్యం జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాలమేరకు జిల్లా పోలీసు కార్యాలయంలో స్పందన కార్యక్రమంను పార్వతీపురం సబ్ డివిజన్ ఏ ఎస్పీ సునీల్ షరోన్ నిర్వహించారు. జిల్లాల్లోని వివిధ ప్రాంతాల నుంచి 8మంది విచ్చేసి పిర్యాదులు అందజేయగా ఆయా స్టేషన్ల సిబ్బందితో మాట్లాడి త్వరిత గతిన పరిష్కారం చేయాలని ఆదేశించారు. ఈస్పందన కార్యక్రమంలో ఎస్పీ సిఐ సిఎచ్.లక్ష్మణరావు, డి.సి.ఆర్.బి. సిఐ వాసునాయుడు సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా 1104 యూనియన్ ఆవిర్భావ దినోత్సవం

వేడుకలను ప్రారభించిన ఎపి ఈపిడీసిఎల్ ఎస్ఈ లక్ష్మణరావు

విశాలాంధ్ర-విజయనగరం రూరల్ : 74 సంవత్సరాలు పూర్తి చేసుకొని 75 వ వసంతంలో అడుగుపెడుతున్న విద్యుత్ శాఖ ఉద్యోగుల 1104 యూనియన్ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు.స్థానిక 1104 యూనియన్ కార్యాలయం లో జరిగిన కార్యక్రమంలో ముందుగా యూనియన్ జెండాను సీనియర్ నాయకులు రాజేంద్ర ప్రసాద్ ఎగురవేశారు.అనంతరం వేడుకలను విద్యుత్ శాఖ సూపరెండెంట్ ఎం.లక్ష్మణరావు ప్రారంబించారు. యూనియన్ గా ఏర్పడి ఉద్యోగులు అనేక హక్కులు సాధించికివడంతో పాటు ,విద్యుత్ శాఖ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు.యూనియన్ ఇన్నేళ్ళు నడపడమంటే చిన్న విషయం కాదని,అనేక ఒడుదుడుకులు ఎదుర్కొని నడిపి ఇన్నేళ్ళు నిలబడటం ఉద్యోగులు ఐక్య మత్యాని కి నిదర్శనమన్నారు. అనంతరం కాంట్రాక్ట్,ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు వస్త్రాలు పంపిణి చేశారు.కార్యక్రమంలో యూనియన్ నాయకులు రాష్ట్ర నాయకులు నాగరాజు, జిల్లా కార్యదర్శి సురగాల లక్ష్మణరావు,డివిజనల్ అధ్యక్ష,కార్యదర్శులు అప్పారావు, దేముడు, పైడిరాజు, రమణ,రాము,మల్లేష్,శ్రీనివాస్ ఉద్యోగులు పాల్గొన్నారు.

చెరువు ఆయకట్టు దారులకు న్యాయం చేయాలి

విశాలాంధ్ర-తెర్లాం: మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ మధుసూదన్ రావు ఆధ్వర్యంలో జగనన్నకు చెబుదాం కార్యక్రమం నిర్వహించబడినది. ఈ కార్యక్రమంలో తెర్లాం గ్రామానికి చెందిన ఎస్.కొండలరావు 306-1 సర్వేలో 4-52 నందు గల కృష్ణంనాయుడు చెరువు దురాక్రమానికి గురైందని, దానిలో నిర్మిస్తున్న సింగపూర్ సిటీ బొండపల్లి మండలానికి చెందిన కాంట్రాక్టర్ రమణ చెరువు గర్భంలో ఈతకొలను నిర్మిస్తున్నారని గతంలో తహసీల్దార్ కి పిర్యాదుచేయగా రికార్డుల ప్రాప్తికి సర్వే రాళు వేయడం జరిగిందని, వాటిని తొలగించి మరల సదరు చెరువు గర్భంలో నీటి నిల్వ ఉంచుటకు టాంక్ కట్టియున్నారని తెలియ చేస్తూ, సదరు అర్జీని పరిశీలించి చెరువు ఆయకట్టు దారులకు న్యాయం చేయాలని కోరడం జరిగింది, మరియు బూర్జవలస గ్రామ నివాసి అయిన బొత్స అప్పల స్వామి నాయుడు ఇది వరకు జరిగిన రీ సర్వే లో తమ సర్వే నెంబర్ లో గల సర్వే నెం.67, 589 ఖాతా నెం లు మిస్సింగ్ అయినందున సరిచేసి కొత్త పాస్ పుస్తకం ఇప్పించాలని అర్జీ చేసియున్నారు. తదుపరి చర్యలకు సంబంధిత శాఖలకు సిఫార్సు చేయడం జరిగింది. స్పందన కార్యక్రమంలో కంప్లైంట్ ఇచ్చినవాళ్లు పలువురు నాయకులు తెలిపారు.

కలప అక్రమ తరలింపు నివారించాలి

విశాలాంధ్ర-తెర్లాం: మండలంలో నుంచి ఎటువంటి కటింగార్డ్ లేకుండా ప్రతిరోజు ట్రాక్టర్లతో లారీలతో వేల టన్నులు కలప టేకు పాసి మద్ది యూప బూజు కర్ర పక్కనే ఉన్న రాజాం మండలానికి తరలించకపోతుంటే ఇటు ఫారెస్ట్ అధికారులు గానీ రెవిన్యూ అధికారులు కానీ పట్టించుకోవడంలేదని స్థానికులుఆరోపిస్తున్నారు. కలపను రాత్రి వేళల్లో తరలించి పోతున్నారు కదా మీవద్ద లైసెన్సులు ఉన్నాయా అని అడగ్గా మా వద్ద ఇటువంటివి లేవని చెబుతున్నారు. తమకు ఇంతవరకు ఎవరు అడగడం లేదని వాహనదారులు చెబుతున్నారు. ఇప్పటికైనా ఈ అక్రమ కలపను తరలించడం ఆపాలని, తెర్లా మండలం నుంచి రాజమండ్రి వరకు పట్టికెళుతున్నారని కలప అక్రమంగా తరలించడాన్ని నిషేధించాలని పలువురు కోరుతున్నారు.

తక్కువ ఖర్చుతో చిరుధాన్యాల ఉత్పత్తి

వైస్ ఛాన్సలర్ టీవీ కట్టిమణి

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయంలో సోమవారం చిరుధాన్యాలు-చిరుధాన్యాల పెంపకంపై రైతులకు, వారి వినియోగంపై ఎంట్రర్ ప్రెన్యూర్స్ కు, వినియోగదారులకు అవగాహనపై జరిగిన వర్క్‌షాప్‌లో వైస్ ఛాన్సలర్ టి.వి. కట్టిమణి మాట్లడుతూ చిరుధాన్యాలు ఆహారంగా తీసుకోవడము వలన మనకు ఆరోగ్యంగా ఉంటుందని, చిరుధాన్యలు ఆహారం అలవాటుగా చేసుకోవాలని తద్వారా జీవన విధానం తక్కువ ఖర్చుతో మెరుగుపడుతూ చిరుధాన్యాల ఉత్పత్తి చేస్తున్న రైతులకు ప్రోత్సాహం కలుగుతుందని అన్నారు. కార్యక్రమములో కె.జానకి రావు డివిజనల్ ఫారెస్ట్ అధికారి (సామజిక అడవులు) మాట్లాడుతూ బయో డైవర్సిటీ తద్వారా గల ప్రయోజనాలు మిల్లెట్ యోగా లను వివరించారు. సరస్వత సీఈవో ఆరోగ్య మిల్లెట్, మల్లు వలస, మాట్లడుతూ మిల్లెట్స్ ను ఆహారం వివిధ పద్దతులలో తయారు చేసుకొని ఉపయోగించవచ్చునని అందువల్ల వీటివినియోగం పెంచవచ్చునని తద్వారా ఆరోగ్యం జీవన విధానం అలవాటు అవుతుందన్నారు. కే.జోగినాయుడు, సెక్రటరీ, ఫర్ మిల్లెట్ సిస్టర్స్ ఎఫ్‌పిఓ మాట్లడుతూ వివిధ రకాల మిల్లెట్స్ వారి లభ్యత వాటి ఉపయోగాలను తెలియజేసారు. డి.వి. కృష్ణరెడ్డి, ఆరోగ్యం వ్యవస్థాపకులు మాట్లడుతూ మిల్లెట్స్‌ను ఏవిధంగా అవినియో గించాలి, మిల్లెట్స్ వినియోగంవల్ల కలుగు వివిధ ప్రయోజనాలను తెలియజేశారు. కార్యక్రమంలో కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్, అన్ని విభాగాల డీన్స్, టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

యువతను అడుగడుగునా మోసంచేసిన జగన్ రెడ్డి

- టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గొంప క్రిష్ణ

విశాలాంధ్ర-శృంగవరపుకోట: సీఎం జగన్ రెడ్డి యువతను చెప్పుకోలేని మోసం చేసారని, ఉన్న పరిశ్రమలు తరలివెళ్లేలా నిర్ణయాలు తీసుకున్నారని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గొంప క్రిష్ణ విమర్శించారు. ఎస్.కోట మండలం, సంతగవిరమ్మపేట గ్రామంలో రాయవరపు చంద్రశేఖర్ (విశాఖ పార్లమెంట్ ఉపాధ్యక్షులు) ఆధ్వర్యంలో సోమవారం రాత్రి ఏర్పాటు చేసిన "బాబు షూరిటీ -భవిష్యత్తుకు గ్యారెంటీ" కార్యక్రమానికి గొంప క్రిష్ణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు తన ముందు చూపుతో ఎంతో అభివృద్ధి చేసారని, దానికి మంచి ఉదాహరణ హైదరాబాద్ నగరమని తెలిపారు. అలాంటి దూరదృష్టి ఉన్న నాయకుడిని ముఖ్యమంత్రి చేసుకోవాల్సిన భాద్యత యువత, రాష్ట్ర ప్రజలపై ఉందన్నారు. జగన్ రెడ్డి రైతులకు ఏమి చేయలేకపోయాడని, గత టీడీపీ హయాంలో చంద్రబాబు రైతులకు ఇన్సూరెన్స్, సబ్సిడీ ఎరువులు, ట్రాక్టర్ వంటివి అందించారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో రాయవరపు చంద్రశేఖర్ (విశాఖ పార్లమెంట్ అధ్యక్షులు), జుత్తాడ రామసత్యం (శృంగవరపుకోట మండల పార్టీ సెక్రటరీ), ఆడారి రమేష్ (ఎస్.కోట టౌన్ చీఫ్ సెక్రటరీ), మాదిబోయిన మంగరాజు (ఎస్.కోట టౌన్ టీడీపీ పార్టీ ఉపాధ్యక్షులు), కోరుకొండ శ్రీను (వసి మాజీ సర్పంచ్), గనివాడ సన్యాసి నాయుడు (వినాయకవల్లి సర్పంచ్), ఇందుకూరి శ్రీనిరాజు (రాజీపేట సీనియర్ నాయకులు), మతల ఎర్రినా యుడు (మాజీ ఎంపీటీసీ - పెదకండేపల్లి), అప్పలసత్యం (మాజీ సర్పంచ్ -రేవళ్లపాలెం), నాయుడు (వీరభద్రపేట మాజీ సర్పంచ్) , అప్పలనాయుడు (కొట్యాడ సీనియర్ నాయకులు), కిలపర్తి హరి (ఐటీడీపీ అధ్యక్షులు- ఎస్.కోట), బంగారునాయుడు (సీతమ్మపేట సీనియర్ నాయకులు), బొబ్బిలి అప్పారావు (గ్రామ పార్టీ అధ్యక్షులు-కృష్ణాపురం)త్రినాద్(గ్రామ పార్టీ ప్రెసిడెంట్-మామిడిపల్లి), మోపాడ అప్పారావు, కార్యకర్తలు, టీడీపీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

పది రోజుల్లో పనులు పూర్తిచేయాలి

ప్రత్యేక పారిశుధ్య పనులపై సమీక్షలో మంత్రి బొత్స

విశాలాంధ్ర -చీపురుపల్లి: చీపురుపల్లిలో ప్రత్యేక పారిశుధ్య పనులపై సోమవారం మంత్రి బొత్స సత్యనారాయణ జెడ్పీచైర్మన్ మజ్జి శ్రీనివాస రావు(చిన్నశ్రీను), పార్లమెంట్ సభ్యులు బెల్లాన చంద్రశేఖర్, మండల అధికారులు, నాయకులు చీపురుపల్లి మేజర్ పంచాయతీ నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. పట్టణంలో 10 రోజుల్లో పారిశుధ్య పనులను పూర్తిచేసి చీపురుపల్లి పట్టణాన్ని క్లీన్‌గా ఉంచాలని ఆదేశించారు, అందులో భాగంగా ఈ రోజు చీపురుపల్లి సచివాలయం-5 పరిధిలో సెగిడివీధి, పాతకుమ్మరి వీధి, రెల్లివీధి, అద్దూరివీధిలో స్థానిక సర్పంచ్ మంగళగిరి సుధారాణి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జడ్పీటీసీ ప్రతినిధి వలిరెడ్డి శ్రీనివాస నాయుడు, వైస్ ఎంపీపీ ప్రతినిధి పతివాడ రాజారావు, ఎంపీ తనయుడు యువ నాయకులు బెల్లాన వంశీకృష్ణ, డిపిఓ శ్రీధర్ రాజు, ఈవోపీఆర్డి అన్నపూర్ణ దేవి, పంచాయతీ సెక్రెటరీ, శానిటేషన్ ఇన్స్పెక్టర్ వేణుగోపాలరావు పర్యవేక్షణలో కాలవలు పూడిక తీత, రోడ్లు శుభపరిచే కార్యక్రమం దగ్గర ఉండి పర్యవేక్షించారు, కాలవలు తీసేటప్పుడు పారిశుధ్య పనులకు ఆటకం కలగకుండా మరియు కాలవదాటి అక్రమ కట్టడాలు ఏవి ఉన్నా, అనవసరమైన చెట్లు వృధాగా మట్టి దిమ్మలు ఏమున్నా తొలగించి వేయాలని సిబ్బందిని ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపిటిసి గెరిడి రామదాసు, కోరుకొండ దాలయ్య, ముళ్ళ పైడ్రాజు, వార్డ్ మెంబర్లు కుప్ప రాంబాయి, రౌతు పైడ్రాజు, అలిగి శ్రీనివాసరావు, ఇప్పిలి తిరుమల, ప్రభాత్‌కుమార్, మొండేటి శ్రీనివాసరావు, పంచాయతీ సిబ్బంది, అధికారులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వీఆర్ఏలకు రావలసిన బకాయిలు వెంటనే చెల్లించాలి

జిల్లా వీఅర్ఏ ల సంఘు అధ్యక్షులు డిమాండ్

విశాలాంధ్ర-వంగర: ఫిబ్రవరి 12 రాష్ట్రంలో వీ ఆర్ ఏ లకురావలసిన ఒక్కొక్కరికి రావలసినరూ.1.20లక్షలరూపాయలు వంతున బకాయిలు మొత్తం రూ.14.49 కోట్లరూపాయలు వెంట నే చెల్లించాలని జిల్లా వీఅర్ఏ ల సంఘ అధ్యక్షులు యజ్జల అప్పల స్వామి డిమాండ్ చేశారు.సోమవారం నాడు వంగర తహశీల్దార్ కార్యాలయం వద్దను వీఆర్ ఏ లు ధర్నా చేపట్టారు.ఈ ధర్నాలో ప్రభుత్వం పై తమకు చేస్తున్న అన్యాయా లపై మండిపడుతూపలు నినాదాలు చేశారు. అనంతరం ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు యజ్జల అప్పలస్వామిప్రసం గించారు.రాష్ట్రంలో 20 వేలమంది వీ అర్ ఏలకు 2018నుండిరావలసిన బకాయిలు ఈ 14.49 కోట్ల రూపాయలు వరకూ చెల్లించాలని డిమాండ్ చేశారు. వీఆర్వోలు ఒక్కొక్కరికి రూ. 1.20 లక్షలు చెల్లించవలసి ఉందని వీటిని వెంటనే ఈప్రభుత్వంచెల్లించక పోతే ఈ నెల 18,19,20 లలో విజయవాడ అలంకార చౌక్ లో మహాధర్నా రాష్ట్రం మొత్తం పైన20 వేలమంది వీఆర్ ఏ లు పాల్గొని ధర్నాకు సిద్ధంగా ఉన్నారన్నారు.2018 లో వీఆర్ ఏ లకు నెలకు జీతం రూ. 12 యలు ఇస్తామని,నూటికినూరు శాతం ప్రమోషన్ లు కల్పిస్తామని, నామినీ వీఆర్ ఏ లను నియమిస్తామనిహామీ ఇచ్చి, ఆ హామీలను ఇంతవరకూ నెరవేర్చ లేదని మండిపడ్డారు.దీంతోదళిత,బడుగు, బలహీన వర్గాలకు తీవ్ర అన్యాయం చేశారని అవేదన వ్యక్తంచేశారు.గతంలో ఏ ప్రభుత్వహయాంలో వీఆర్ ఏ ల వద్ద నుండి రికవరీతుందని వీఆర్ ఏలు మండిపడ్డారు. ఎన్నికల ముందు చెప్పిందొకటి, చేసిందేమీ లేదని అవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో వీఆర్ ఏలు పి. రమేష్,కే.గణపతి, పి.జనార్ధన రావు, డి .పైడితల్లి,కే.రమణమ్మ, పి.రామారావు, కొప్పరలక్ష్మి, లలిత, రాము తదితర మండలంలో గల వీఅర్ ఏలు తదితరులు ఈ ధర్నాలో పాల్గొన్నారు.

పదో తరగతి పరీక్షల నిర్వహణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలి

ఇంచార్జి జిల్లా రెవిన్యూ అధికారి జి. కేశవనాయుడు

విశాలాంధ్ర-పార్వతీపురం: మార్చి నెలలో పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు నిర్వహణకు కావలసిన ఏర్పాట్లు పూర్తిచేయాలని, అధికారులందరూ సమన్వయంతో పనిచేసి పరీక్షలు పూర్తి చేయాలని ఇంచార్జి జిల్లా రెవిన్యూ అధికారి జి. కేశవనాయుడు తెలిపారు. పరీక్షల నిర్వహణకు ముందస్తు ఏర్పాట్లలో భాగంగా సోమవారం కలెక్టరు కార్యాలయంలో సంబందిత శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో పరీక్షల నిర్వహణలో భాగమైన వివిధ శాఖలు చేపట్టివలసిన ఏర్పాట్లపై జిల్లా రెవిన్యూ అధికారి సమీక్ష నిర్వహించారు. పరీక్షల నిర్వహణలో ఆయా శాఖలకు కేటాయించిన పనుల ఏర్పాట్లు పూర్తిచేయాలని తెలిపారు. అధికారులందరూ సమన్వయంతో పనిచేసి పరీక్షలను సమర్ధవంతంగా నిర్వహించాలని తెలిపారు. పరీక్షా కేంద్రాలలో మౌళిక సదుపాయాలు ఏర్పాటుచేయాలన్నారు. విద్యార్థులకు బస్సు సౌకర్యం లేని గ్రామాలనుండి ప్రత్యేక బస్సులు నడపాలని ప్రజా రవాణాశాఖ అధికారులకు ఆదేశాలు జారీచేసారు. రైల్వే గేట్లు గల గ్రామాల నుండి విద్యార్థులు ముందుగా బయలుదేరేటట్లు చూడాలని తెలిపారు. పరీక్షలు జరుగురోజులలో ఉదయం 8 గంటలనుండి సాయంత్రం 5 గంటలవరకు విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలన్నారు. పరీక్షా కేంద్రాలలో మంచినీరు ఏర్పాటుచేయాలని తెలిపారు. వైద్య ఆరోగ్య శాఖ పరీక్షా కేంద్రాలలో అవసరమైన మందులు, ఓ.ఆర్.ఎస్. పేకెట్లు అందుబాటులో ఉంచాలని తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షను అమలు చేయాలని, ఎస్కార్ట్, పోలీసు బందోబస్తు ఏర్పాటుచేయాలని పోలీసు అధికారులకు తెలియజేసారు. పరీక్షల నిర్వహణ తనిఖీ చేయుటకు సిట్టింగు, ఫ్లయింగు స్క్వాడ్ లను ఏర్పాటు చేయాలని తెలిపారు. పరీక్షల నిర్వహణ అనంతరం జవాబు పత్రాల బండిల్స్ సకాలంలో పంపించుటకు పరీక్షల నిర్వహణ అధికారులకు పోస్టలు సిబ్బంది సహకరించాలని తెలిపారు. జిల్లాలో 217 పాఠశాలలకు చెందిన 11198 మంది విద్యార్థులు పదవతరగతి పరీక్షలకు హాజరుగుచుండగా వారిలో 10534 మంది విద్యార్థులు రెగ్యులర్ గాను, 664 మంది ప్రైవేటుగా పరీక్షలకు హాజరగుచున్నారని తెలిపారు. జిల్లాలో 66 పరీక్షా కేంద్రాలు, 600 మంది ఇన్విజిలేటర్లు, మూడు ఫ్లయింగ్ స్కాడ్ లను నియమిస్తున్నట్లు తెలిపారు. ఈసమావేశంలో ఇంచార్జి జిల్లా విద్యాశాఖాధికారిణి ఎం.ఇ.రేణుజ్యోతి, జిల్లా ప్రజారవాణా అధికారి టి.వి.ఎస్.సుధాకర్, ఆర్.టి.ఓ. సి.మల్లిఖార్జున రెడ్డి కలెక్టరేట్ సూపరింటెండెంటు, ఇతరశాఖల అధికారులు పాల్గొన్నారు.